# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 14, మార్చి 2024 | 16 పేజీలు


## ఎన్నికలకు అధికారయంత్రాంగం సమాయత్తం

- నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలి
- పూర్తి అయిన బదిలీల ప్రక్రియ
- ఎన్నికల బృందాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశాలు
- ఎన్నికల షెడ్యూల్డ్ ప్రకటించగానే కోడ్ అమలు



2లో...

### ఎత్తిపోతలతో బీడు భూములకు

# మహార్ధశ



- సాగులోకి రానున్న 10వేల ఎకరాలు
- అభివృద్ధిపై దృష్టి సారించిన ఉత్తమ్ దంపతులు
- కోదాడకు రెసిడెన్షియల్ పాఠశాల మంజూరు చేయిస్తా
- ఉపముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క


**కోదాడ రూరల్, ప్రభాతవార్త :** ఎత్తిపోతల పథకాలతో బీడు భూములకు మహర్దశ కలుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ రైతుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మండలం పరిధిలోని రెడ్లకుంట గ్రామంలో రూ.4.5కోట్లతో నిర్మించతలపెట్టిన ఎత్తిపోతల పథకానికి, అనంతగిరి మండలం శాంతినగర్‌లో ఉత్తమ్‌పద్మావతి ఎత్తిపోతల పథక మరమ్మత్తులకు గాను రూ.5.3 కోట్లు నిధులు విడుదల కావడంతో బుధవారం పనులను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ రెండు ఎత్తిపోతల పథకాలతో 10వేల ఎకరాలకు సాగునీరు అందుబాటులోకి వస్తుందన్నారు.

16వ పేజీలో...

### శానంపూడికి వరించిన

# ఎంపి టిక్కెట్

**నల్లగొండ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి శానంపూడి**



- అధికారికంగా ప్రకటించిన బిజెపి
- మారనున్న హుజుర్‌నగర్ రాజకీయం
- బిజినెస్‌మెన్ టు.. ఎంపి టిక్కెట్ వరకు

**హుజుర్‌నగర్(గరిడేపల్లి) ప్రభాతవార్త :** బిజెపి నుంచి హుజుర్‌నగర్ మాజి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి నల్లగొండ పార్లమెంట్ టిక్కెట్ వరించింది. బుధవారం సాయంత్రం బిజెపి ప్రకటించిన ఎంపి అభ్యర్థుల జాబితాలో శానంపూడి సైదిరెడ్డి పేరు చోటుచేసుకోవటం విశేషం.అనూహ్యమైన రాజకీయ పరిణామాల మధ్య ఊహించని విధంగా ఢిల్లీ వేదికగా చక్రం తిప్పిన శానంపూడి నల్లగొండ పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా పోటిచేసే అవకాశాన్ని పొందారు. ఎవరు ఊహించని విధంగా బిఆర్ఎస్‌కు షాక్ ఇచ్చి బిజెపిలో చేరడం పార్లమెంట్‌కు పోటిచేసే అభ్యర్థుల జాబితాలో చోటు సంపాదించడం చకాచకా జరిగిపోయాయి. 2వ పేజీలో...






## నల్లగొండ మున్సిపాలిటీని ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం



- తాగునీరు,శానిటేషన్,గ్రీనరిపై మున్సిపాలిటీ ప్రత్యేక దృష్టి సారించాలి
- రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ అర్బన్, ప్రభాతవార్త:** నల్గొండ మున్సిపాలిటీని ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో తాగునీరు,శానిటేషన్, గ్రీనరిపై మున్సిపాలిటీ ప్రత్యేక దృష్టి సారించాలని,నల్గొండను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.

2వ పేజీలో...

# ఎన్నికలకు అధికారయంత్రాంగం సమాయత్తం

మొదటి పేజీ తరువాయి



**ప్రభాతవార్త, సూర్యాపేట :** లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ రెండు, మూడు రోజుల్లో వెలవడనున్నందున జిల్లాల్లో అధికార యంత్రాంగం ఎన్నికలకు సమాయత్తం అవుతుంది. ఈ మేరకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసే పనిలో అధికారులు తలమునకలు అయ్యారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా కలెక్టర్‌లు, ఎస్పీలు, ఇతర అధికారులు ఎన్నికల నిర్వహణ పనుల్లో నిమగ్నయ్యారు. షెడ్యూల్డ్ ప్రకటించిన నాటికి ఏర్పాట్లను సిద్ధం చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. నిబంధణలకు లోబడి అధికారులు పనిచేయాలని ఆయా జిల్లాల కలెక్టర్‌లు ఆదేశించారు. ఎన్నికల విధులకు కేటాయించిన బృందాలు, సిబ్బంది ఎన్నికల కమీషన్ ఆదేశాలు నిబంధనల ప్రకారం పనిచేయాలని సూచించారు. డివిజన్ స్థాయిల్లో ఆర్డీవోలు, మోడల్ కోడ్‌పై సమావేశాలు నిర్వహించనున్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్‌లు, సమావేశాలు నిర్వహించి ఎన్నికల ప్రవర్తన నియమావళి ఏ విధంగా అమలు చేయాలో సూచనలు ఇచ్చారు. ఎన్నికల యంత్రాంగం ఎన్నికల నియమావళి ప్రకారం ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా పనిచేయకూడదని కలెక్టర్‌లు ఆదేశాలు జారీ చేశారు. షెడ్యూల్డ్ వెలువడిన వెంటనే ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ పోర్టల్‌లలో ఏ విధమైన రాజకీయ ప్రభుత్వానికి సంబంధించిన ఫోటోలు ఉండకుండా తొలగించాలని, ఇండ్లపై వాల్‌పోస్టర్‌లు బ్యానర్‌లు తీసివేయాలని కలెక్టర్‌లు ఆదేశించారు. పార్టీలకు సంబంధించిన దిమ్మెలపై పెయింట్‌లు వేయాలని సూచించారు. అదేవిధంగా రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ జిల్లా కలెక్టర్‌లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల నియమావళికి సంబంధించి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు అధికార యంత్రాంగం ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు సమాయత్తం కావాలని ఆదేశించారు. స్వీప్ కార్యక్రమాల నిర్వహణ, పెండింగ్ ఫారాలు 6,7,8 ధరఖాస్తులు తదితర పలు అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆదేశాలు జారీ చేయడంతో జిల్లా కలెక్టర్‌లు, అధికార యంత్రాంగం ఎన్నికల నిర్వహణఖు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తుంది. ఎన్నికల ప్రణాళిక బందోబస్తుకు తీసుకోవాల్సిన చర్యలు, ఓటర్ల జాబితా సవరణ, పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎం ఏర్పాట్లు సౌకర్యాల కల్పన తదితర అంశాలను సమర్ధవంతంగా అమలు చేసేందుకు కార్యచరణ రూపొందించుకోవాలని ఆదేశించడంతో సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రిభువనగిరి జిల్లాలో అధికారులు ఎన్నికల నిర్వహణ పనుల్లో నిమగ్నమయ్యారు. ఎన్నికల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, లా అండ్ ఆర్డర్, ఎఫ్ఎస్‌పీ, ఎస్ఎస్‌టీ, వీఎస్‌టీ, సెక్టోరియల్ ఆఫీసర్స్‌కు శిక్షణ కూడా ఇచ్చారు. పలు సూచనలు, సలహాలు అందజేశారు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కేంద్ర సాయుధ బలగాలు, జిల్లా పోలీసులు ప్లాగ్ మార్చ్ కవాతు కూడా నిర్వహిస్తున్నారు. ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు నమ్మకం, భరోసా, భద్రత కల్పించేందుకు గాను ఫ్లాగ్ మార్చ్ కవాత్తును చేపడుతున్నారు. సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక దృష్టి సారించి ఆయా జిల్లాలలోని అన్ని మండలాల్లో ప్లాగ్ మార్చ్ కవాతు నిర్వహించేందుకు పోలీసు యంత్రాంగం చర్యలు చేపట్టింది. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు కేంద్ర, సాయుధ బలగాలు ఈ కవాత్తులను నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా ఎన్నికల షెడ్యూల్డ్ విడుదల కాగానే డబ్బు, మద్యం, ఇతర విలువైన వస్తువులు, అక్రమ రవాణాను అరికట్టేందుకు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి ముమ్మర తనిఖీలు చేయనున్నారు. లోక్‌సభ ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఎన్నికల బృందాలు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సూర్యాపేట జిల్లా ఎన్నికల అదికారి కలెక్టర్ ఎస్.వెంకటరావు సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో జరిగిన అన్ని శాఖల సిబ్బంది ఎంసీసీ, సీ.విజిల్, సువిధ మ్యాన్ పవర్ మేనేజ్‌మెంట్, ఈవీఎం మేనేజ్‌మెంట్, తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. పోలింగ్ కేంద్రాల్లో ర్యాంపులు, టాయిలెట్‌లు, కరెంటు, సాగునీరు, సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో మార్క్‌పోలింగ్, పోలింగ్ ఏజెన్సీ చేసే పనులు, పోలింగ్ సరళి, వెబ్‌క్యాస్టింగ్ చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్‌లో మూడు రకాల పద్ధతులను అనుసరించాలన్నారు. ఫారం 12 ద్వారా ఎన్నికల సిబ్బంది, ఫారం 12బీ ద్వారా నాలుగవ తరగతి సిబ్బంది, ఫారం 12డీ ద్వారా 85 సంవత్సరాలు కలిగిన వయో వృద్దులు, దివ్యాంగులు, పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును ఉపయోగించుకోవాలన్నారు. ఎన్నికల షెడ్యూల్డ్ ప్రకటించిన రోజు నుంచే ఎన్నికల ప్రవర్తన నియామవళి అమలులో ఉంటుందని పేర్కొన్నారు. టీ విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులపై 15 నిమిషాల్లో స్పందించి ఫిర్యాదు అందిన ప్రదేశానికి ఐదు నిమిషాలలో ఎస్ఎస్‌పీ బృందం వెల్లాలని, ఎంసీసీ కోడ్ ఉల్లంఘన అయితే ఫారం బీ 8, అమౌంట్ సీజ్ విషయం, అమౌంట్ సీజ్ చేస్తే ఫారం బీ9 ద్వారా సమాచారం అందించాలన్నారు. 1950కు కాల్ చేసి ఓటుకు సంబంధించిన విషయాలు తెలుసుకోవచ్చునని అన్నారు. సువిధ యాప్ ద్వారా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వివరాలు తెలుసుకోవచ్చు. ర్యాలీలు, రోడ్‌షోలు, సమావేశాల్లో డీజే సౌండ్స్ ఉపయోగించకూడదు. పాఠశాలలు, దేవాలయాలు, మసీదులు, చర్చిల సమీపంలో రాజకీయ పార్టీల కార్యాలయాలను ఏర్పాటు చేయకూడదు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లు నాలుగు కేటగిరిలుగా ఉంటాయి. కేటగిరి ఏ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లు పోలింగ్ అయిన రోజు ఉపయోగిస్తారు. కేటగిరి బీ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లు పోలింగ్ మధ్యలో ఆగిపోతే ఉపయోగిస్తారు. కేటగిరి ఏ , కేటగిరి బీ, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లు ఎస్కార్ట్‌తో స్టాంగ్ రూమ్‌కు తరలిస్తారు. కేటగిరి సీ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లు మార్క్ పోలింగ్ సమయంలో ఆగిపోయినా ఈవిఎంలు, కేటగిరి డీ ఈవిఎంలు, రిజర్వ్‌లో ఉంచుతారు. కేటగిరి సీ, డీ ఈవిఎంలో ప్రత్యేక స్టాంగ్ రూంలో ఉంచనున్నారు. ఈ మేరకు ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయిలో ఎన్నికల అధికార యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమైంది. వివిద శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులను కూడా బదిలీ చేసిన సంగతి తెలిసిందే. సొంత జిల్లాల్లో పనిచేస్తున్న అధికారులను సైతం ఇతర జిల్లాలకు లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బదిలీ చేశారు. దీంతో అధికారుల బదిలీల ప్రక్రియ కూడా పూర్తి అయ్యింది. రాజకీయ పార్టీల నాయకులతో ఎన్నికల అధికారులు సమావేశాలు నిర్వహించి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఏది ఏమైన్నప్పటికి లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్డ్ విడుదల కానున్న నేపథ్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని అధికార యంత్రాంగం, ఎన్నికల నిర్వహణలో బీజీ అయ్యింది.

# శానంపూడికి వరించిన ఎంపి టిక్కెట్

మొదటి పేజీ తరువాయి

ఈపరిణామాలతో హుజుర్‌నగర్ నియోజకవర్గం రాజకీయంగా ఒక్కసారిగా వేడెక్కింది. హుజుర్‌నగర్ నియోజకవర్గంలో అంతగా బలం లేనప్పటికి బిఆర్ఎస్ పార్టీ నుంచి మూడుసార్లు ఎమ్మెల్యే గా పోటిచేసిన శానంపూడి సైదిరెడ్డి జిల్లా వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న విషయం తెలిసిందే. మఠంపల్లి మండలం గుండ్లపల్లికి చెందిన శానంపూడి సైదిరెడ్డి మొదట కెనడా దేశంలో వ్యాపారవేత్తగా ఉండి 2017లో హుజుర్‌నగర్ నియోజవర్గంలో అంకిరెడ్డి ఫౌండేషన్, సైయూత్ అనే స్వచ్ఛంద సంస్థలను నిర్వహించి అప్పటివరకు ఇక్కడ పనిచేస్తున్న బిఆర్ఎస్ నాయకులందరిని దాటవేసి మాజి మంత్రి జగదీశ్‌రెడ్డి చొరవతో 2018 అసెంబ్లీ అభ్యర్థిగా అవకాశాన్ని అందిపుచ్చుకున్నారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్ధి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్వల్ప తేడాతో ఓడిపోయారు. ఓటమి చెందనప్పటికి నియోజకవర్గంలో తిరుగుతు తన రాజకీయ ప్రస్థానాన్ని ముమ్మరం చేశారు. అనుకోకుండా ఎమ్మెల్యే ఉత్తమ్‌ను కాంగ్రెస్ పార్టీనుంచి నల్లగొండ ఎంపి అభ్యర్థిగా ప్రకటించడంతో ఎమ్మెల్యే పదవికి రాజినామా చేయాల్సివచ్చింది. ఈరూపంలో కలిసివచ్చిన అదృష్టం అనంతరం జరిగిన ఉప ఎన్నికల్లో ఉత్తమ్ పద్మావతిపై భారీ విజయం సాధించి ఎమ్మెల్యే పదవిని పొందారు. ఎమ్మెల్యేగా మూడు సంవత్సరాల కాలంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టిన సైదిరెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా విపరీతంగా తిరిగి అందరి గుర్తింపు పొందారు. కాని పార్టీలో ఉన్న ముఖ్య నాయకులను కాపాడుకోవటంలో ఫెయిల్ అయ్యారు. అప్పట్లో నాయకులను విస్మరించి పార్టీలో ముందుకు సాగడంపై విమర్శలు కూడా వచ్చాయి. అపరంపరలో కొంతమంది ముఖ్య నాయకులు బిఆర్ఎస్ పార్టీకి దూరమై కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై సైదిరెడ్డి భారీ తేడాతో ఓటమి పాలయ్యారు. ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికి కార్యకర్తలకు అండగా ఉంటానని చెప్పి ఎన్నికల వేడి ఇంకా తగ్గకముందే ఊహించని విధంగా అనూహ్య పరిణామాల మధ్య బిజెపి పార్టీలో చేరటం వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా టిక్కెట్ సంపాదించడం హుజుర్‌నగర్ రాజకీయ వర్గాల్లో ట్విస్టుగా మారింది.

# పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగే**



**గుండాల/భువనగిరి ప్రభాతవార్త:** ఈనెల 18వ తేదీ నుండి జరిగే పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 18వ తేదీ నుండి వచ్చే ఏప్రిల్ 2వ తేదీ వరకు జిల్లాలో 51 పరీక్షా కేంద్రాలలో ఉదయం 9:300 గంటల నుండి మధ్యాహ్నాం 12:30 గంటల వరకు ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలు నిర్వహించబడుతాయని, పదవ తరగతి పరీక్షల పకడ్బందీ నిర్వహణకు గాను ప్రతి పరీక్షా కేంద్రానికి ఒకటి చొప్పున 51 సిట్టింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే క్షేత్రస్థాయి పర్యవేక్షణకు మూడు ప్లైయింగ్ స్క్వాడులను ఏరాపటు చేయడం జరిగిందని తెలిపారు. తహసిల్దార్‌లు పరీక్షా సమయంలో సంబంధిత పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించాలని, పరీక్షా సమయాలలో అంటే ఉదయం 9:30 నుండి మధ్యాహ్నాం 12:30 గంటల వరకు పరీక్షా కేంద్రాలు, మండల ప్రధాన కార్యాలయాల సమీపంలోని జిరాక్స్ దుకాణాలను మూసివేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మందలతో వైద్య బృందాలను ఏర్పాటు చేయాలని, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌ను సిద్ధంగా ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధిఆకరి ఆదేశించారు. పరీక్షా సమయాలలో అన్ని పరీక్షా కేంద్రాలకు అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరాను అందించాలని విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీరును ఆదేశించారు. సకాలంలో పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల సౌకర్యార్థం ఉదయం బస్సుల ఫ్రీక్వెన్సీని పెంచాలని, పరీక్షా కేంద్రాలను అదనంగా ప్రత్యేక బస్సులను నడపాలని యాదగిరిగుట్ట డిపో మేనేజర్‌ను ఆదేశించారు.

# నల్లగొండ మున్సిపాలిటీని ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం





బుధవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని నల్గొండ బైపాస్ రోడ్ వద్ద రూ.55కోట్ల వ్యయంతో విలీన గ్రామాలలో నిర్మించనున్న సిసిరోడ్లు మురుగు కాల్వల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎన్జీకాలేజి వద్ద రూ.1కోటి వ్యయంతో నిర్మించనున్న హెల్త్ అవండ్ హైజిన్ స్ట్రీట్ పుడ్ కోర్టు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ పట్టణంతో పాటు చుట్టు ప్రక్కల అతి కొద్ది రోజులలోనే రూ.326కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంబించామన్నారు. నల్గొండ అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని రూ.600కోట్లతో చేపట్టనున్న అవుటర్ రింగ్ రోడ్డు పనులకు వచ్చే నెలలో టెండర్లు పిలవనున్నామన్నారు. రు.6లైన్ల పై ఓవర్ బ్రిడ్జ రహదారి పనులను ఆగస్టు 15నాటికి పూర్తి చేసా _మని, నల్గొండ పట్టణ ప్రజలకు తాగునీరు, వినియోగించుకునే నీటికి ఇబ్బంది లేకుండా 10లక్షల లీటర్లు, 15లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన 2 వాటర్ ట్యాంక్‌ల నిర్మాణం చేపట్టామన్నారు. రూ. 20కోట్లతో నైపుణ్యాల అభివృద్ధి సంస్థను నిర్మిస్తున్నామన్నారు. హరే రామ హరే కృష్ణ సహకారంతో అక్షయ పాత్ర ఫౌండేషన్ ద్వారా నార్కెట్‌పల్లిలో 25వేల మంది కూలీలు, విద్యార్థులు పనిచేసుకునే వారికి రూ.5కే బోజనం అందించే ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆరు నెలల్లో ప్రారంభానికి చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. రోడ్లు, డ్రైన్ల పనుల నాణ్యత విషయంలో ఇంజనీరింగ్ అధికారులు రాజీపడొద్దని కాంట్రాక్టర్లను మంత్రి కోమటిరెడ్డి ఆదేశించారు. అతి త్వరలోనే మహాత్మాగాంధీ యూనివర్సిటిలో ఖాళీలను భర్తీ చేస్తామని, ఎంజీయూలో ఇటీవల నిర్వహించిన జాబ్‌మేళాకు 12000 మంది హాజరుకాగా, 6000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. రానున్న మే నెలలో మరో జాబ్‌మేళాను నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డిఆర్ఓ రాజ్యలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, ఆర్అండ్‌బి ఎస్ఈ రాజేశ్వర్‌రెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్, ఎమ్మెల్యే కోమటిరెడ్డిల చిత్ర పటాలకు పాలాభిషేకం

చౌటుప్పల్, మార్చి 13 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా అనతి కాలంలోనే ప్రజా ఆదరణ పొందడం సిఎం రేవంత్‌రెడ్డి పాలనకు నిదర్శమని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. పద్మశాలీల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత ్వం పద్మశాలి కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక చేనేత సహకార సంఘం ముందు సిఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిల చిత్ర పటాలకు 11వ వార్డు అధ్యక్షులు గోశిక వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలోనే చేనేత రంగం అభివృద్ధి చెందుతుందన్నారు. నాడు వైఎస్.రాజశేఖర్‌రెడ్డి చేనేత రంగంపై ఉన్న ఆపార అధరణతో రూ.అధిక నిధులు కేటాయించి ఆదుకున్నాడని, నేడు సిఎం రేవంత్‌రెడ్డి సైతం అదే పట్టుదలతో బడుగు, బలహీన వర్గాలకు చెందిన చేనేత రంగాన్ని మరింత అభివృద్ధి చేయడం కోసం ప్రత్యేక ప్రణాళికతో



ముందుకు సాగుతున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో సీతారామచంద్ర స్వామి ఆలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి, మాజీ ఎంపిపి చిక్కా నర్సింహా, సుర్వి నర్సింహా, గుర్రం పాండురంగం, బడుగు లక్ష్మయ్య, గోశిక రవి, గోశిక నర్సింహా, బడుగు నర్సింహా, దోర్నాల సత్తిబాబు, బత్తుల రాజు, నల్ల నర్సింహా, కర్నాటి శ్రీశైలం, బాల్యం చంద్రయ్య తదితరులున్నారు.

## పోషణ పక్షం వేడుకలు

బీబీనగర్, మార్చి 13 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో పోషణ పక్షం వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కె.లలిత ముఖ్య అతిధిగా హాజరై లెర్నింగ్ కార్నర్స్ గురించి వివరించారు. లెర్నింగ్ కార్నర్స్ వల్ల పిల్లలకు శారీరకంగా, మానసికంగా అభివృద్ధి గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు ఎ.శోభా రాణి, రహీమున్నిసా, ఆయా ఎ.పద్మ, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బిజెపి మతం ప్రాతిపధికన ఎన్నికల్లో లబ్దిపొందుకే పౌరసత్వ సవరణ బిల్లు : సిపిఐ

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 13 ప్రభాతవార్త



దేశంలో మతం ప్రాతిపధికన విభజించి ఎన్నికల్లో లబ్దిపొందటానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పౌరసత్వ సవరణ చట్టంను అమల్లోకి తీసుకు వచ్చిందని సిపిఐ జాతీయ కమిటీ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం నారాయణపురంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశం లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. మతం పేరుతో బిజెపి ప్రభుత్వం ప్రజలను విడదీసి పరిపాలన సాగిస్తుందన్నారు. అదే విధంగా ఏనాటి నుంచో అమలు చేస్తామని హోంశాఖ ప్రకటిస్తున్నప్పటికీ ఎస్‌బిఐకి సుప్రీం కోసర్టు కఠిన ఆదేశాలు జారీ చేసినా రోజునే ఎందుకు సిఎఎ అమలు ప్రకటన చేశారని వెంకట్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దేశ రాజ్యాంగం ఏనాడు ప్రజలను మతం పేరుతోటి గుర్తించలేదని, మతం అనేది భారత పౌరసత్వం పొందటానికి ఎన్నటికీ ప్రాతిపధిక కాదన్నారు. పౌరసత్వ సాధనకు మతం ఎప్పుడు మన దేశంలో ఒక అర్హత కాబోదన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావు, బచ్చనగోని గాలయ్య, కె.శ్రీనివాస్, దుబ్బాక భాస్కర్, యాదగిరిరావు, దేశిడి నరేందర్‌రెడ్డి, పల్లె మల్లారెడ్డి, ముత్యాల అంజయ్య, తోకల రాంరెడ్డి, బీమనపల్లి గాలయ్య, మన్నె బీమారెడ్డి, సింగపంగ రమేష్, రుద్ర రాములు, సత్యనారాయణ తదితరులున్నారు.

## రాఘవాపురంలో కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలు

బీబీనగర్, మార్చి 13 ప్రభాతవార్త



కెతెలంగాణ సాంఘిక సంక్షేమ సైనిక శిక్షణ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ కోసం లక్ష్మీదేవిగూడెం, రాఘవాపురం గ్రామాల్లో బుధవారం రెండో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా స్వచ్ఛా భారత్ కార్యక్రమాన్ని ఇనర్వహంఇచారు. ముఖ్య అతిధిగా గ్రామ కార్యదర్శి, నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించగా ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్స్ వాలంటీర్స్ కలిసి గ్రామంలోని చెత్త, పనికిరాని మొక్కలు ఉన్న ప్రదేశాలు ఇతర పరిసరాలను శుభ్రం చేయించారు. గ్రామస్తుల నుంచి మంచి స్పందన వచ్చిందని, ఎన్ఎస్ఎస్ టీం సభ్యులు తెలిపారు. ఈ స్పందన తమకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. ఈ స్ఫూర్తితో మరిన్ని కార్యక్రమాలను చేపడతామన్నారు. గ్రామస్తులు కూడా ఎన్ఎస్ఎస్ టీంతో కలిసి సహకరించారు. ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టినటువంటి కళాశాల ప్రిన్సిపల్ ఆర్.పాండురంగ శర్మ, ప్రోగ్రాం నిర్వాహఖులు డా॥విజయలక్ష్మి, స్రవంతి, ప్రతిభ, సంతోష్‌లతో పాటు వాటంటీర్స్‌ను అభినందించారు. ప్రోగ్రాం కో–ఆర్డినేటర్స్ మాట్లాడుతూ సామాజిక స్పృహ, సేవా భావాన్ని పెంపొందించడంలో బృందం ఎప్పుడు ముందుంటుందన్నారు.

## ఎయిమ్స్ హాస్పటల్‌ను సందర్శించిన సిపిఎం జిల్లా బృందం

బీబీనగర్, మార్చి 13 ప్రభాతవార్త

భువనగిరి జిల్లా కేంద్రానికి అతి చేరువలో ఉన్న బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రిని సిపిఎం జిల్లా ప్రతినిధుల బృందం బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహాంగీర్ మాట్లాడుతూ ఎయిమ్స్ లో పూర్తి స్థాయి వైద్యం అందుబాటులోకి తీసుకువస్తే జిల్లా ప్రజలతో పాటు సమీప జిల్లాల ప్రజలకు మెరుగైన వైద్యం అందుంతుందన్నారు. రోజు రోజుకు రోగుల సంఖ్య పెరుగుతున్న ఎయిమ్స్‌లో ఓపి కౌంటర్లు మాత్రం నామమాత్రంగా ఉన్నాయన్నారు. రోజుకు 1500 మందికి పైగా రోగులు ఎయిమ్స్‌కు వస్తుంటారని, కేవలం 6 కౌంటర్లు మాత్రమే ఏర్పాటు చేయడం సరిపోవడం లేదన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మరిన్ని కౌంటర్లను ఏర్పాటు



చేయాలన్నారు. ఎయిమ్స్‌లో 41 డిపార్మెంట్‌లు ఉంటే కేవలం 30 మాత్రమే పని చేయడం ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించం లేదని అర్ధమౌతుందన్నారు. ప్రభుత్వం పేదల వైద్యం పట్ల ప్రత్యేక శ్రద్ధతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేశం, మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, బండారు శ్రీరాములు తదితరులున్నారు.

## ఘనంగా కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 13 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలో తొలి తెలుగు మహిళా కవయిత్రి శ్రీశ్రీశ్రీ కుమ్మరి మొల్ల జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి పాల్గొని ఆమె విగ్రహానికి పూలమలాలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అతి పేద కుటుంబంలో జన్మించిన మహిళ చిన్న తనంలో కవిత్వం మీద ఆసక్తితో కవిత్వాన్ని నేర్చుకుని రామాయణాన్ని సంస్కృతం నుంచి తెలుగు బాషలోకి అనువాదంచిన మొదటి మహిళా అని ఆమె కీర్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బచ్చనగోని గాలయ్య, కుమ్మరి సంఘం అధ్యక్షులు చిలువేరు నర్సింహా, హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు చిలువేరు అంజయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏపూరి సతీష్, గుత్తా ప్రేమ్‌చందర్‌రెడ్డి, మందుగుల బాలక్రిష్ణ, కొన్‌రెడ్డి నర్సింహా, జక్కిడి చంద్రారెడ్డి, ముత్యాల నారాయణ, బొఉడ్డపల్లి యాదయ్య, చిలువేరు వెంకటేశం, సైదులు, శేఖర్, భిక్షమయ్య, శంకర్, కృష్ణ తదితరులున్నారు.

## నేలపట్ల విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్, పెన్నుల పంపిణీ

చౌటుప్పల్, మార్చి 13 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠవాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు పాలకుర్ల శివయ్యగౌడ్ స్మారక ఫౌండేసన్ సహకారంతో సమకూర్చిన పరీక్షా ప్యాడ్స్, పెన్నులు, వివేకానంత పుస్తకాలును సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ రానున్న వార్షిక పరీక్షల్లో మంచి ప్రతిభ కనపర్చి ఉత్తమ ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార ్యరకమంలో ఫౌండేషన్ సభ్యులు శ్రీవాణి, ప్రధానోపాధ్యాయులు బి.గిరిధర్‌బాబు, ఉపాధ్యాయులు రవీంద్రచారి, గౌస్‌పాషా, రవీందర్‌రెడ్డి తదితరులున్నారు.

## వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యేక చర్యలు

### : ముఖ్య కార్యనిర్వాహణ అధికారి ఎన్.శోభారాణి


చౌటుప్పల్, మార్చి 13 ప్రభాతవార్త

వేసవిలో తాగనీటి సమస్య ఉత్పన్నం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ముఖ్య కార్యనిర్వాహణ అధికారి ఎన్.శోభారాణి కోరారు. చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలో బుధవారం ఆమె ఆకస్మికంగా పర్యటనలు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా తీసుకోవాల్సిన అంశాలపై సమీక్షించి పలు పనులను పర ్యవేక్షించారు. అదే విధంగా జెడ్పీ ఉన్నత పాఠవాలను సందర్శించి 10వ తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉతీ ్ణర్ణత సాధించేందుకు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. గ్రామ పంచాయతీ నర్సరీని సందర్శించి మొక్కల పెరుగుదలకు, సంరక్షణకు తగు జాగ్రత ్తలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఎంపిడిఓ బి.సందీప్‌కుమార్, ఎంపిఓ కె.నర్సింహారావు, ఎపిఓ ఈశ్వరయ్య, పంచాయతీ కార్యదర్శి పి.రమాదేవి, సిబ్బంది తదితరులున్నారు.



## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

హాలియా, ప్రభాతవార్త. మార్చి 13:



క్రిస్తుశేషులు జానపాటి సోమయ్య జ్ఞాపకార్థం కుమారుడు జానపాటి భాస్కర్, చేగొండి కృష్ణ, అధ్వర్యంలో అనుముల మండలం చల్మారెడ్డిగూడెం జెడ్‌పీహెచ్ఎస్ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను బుధవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని పరీక్షలు రాసి పాఠశాలకు, తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దాస వెంకన్న, అమృతయ్య, రామకృష్ణ, నిర్మల, సునీత, శ్యామల, గురజాల సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధరణి లోపాలను సవరించాలి

నడిగూడెం,మార్చి13, ప్రభాతవార్త :

సమగ్ర భూ సర్వే నిర్వహించి ధరణి లోపాలను సవరించాలని తెలంగాణ రైతు సంఘం సీనియర్ నాయకులు ఏనుగుల వీరాంజనేయులు కోరారు. తెలంగాణలో 2.45లక్షల దరఖాస్తులకు గాను 1.10లక్షల దరఖాస్తులు పరిష్కరించినట్లు తెలిపారు. ధరణిలో ఉన్న లోపాలను సరిచేయడం ద్వారా భూమాత పథకాన్ని రైతులకు అందుబాటులోకి తేవాలని కోరారు. గత ప్రభుత్వం పాస్ పుస్తకాల చట్టం 1971లోని సెక్షన్ 26ను మార్పు చేసిం దన్నారు. గత లోపాలకు తోడు అదనపు లోపాలతో రైతులు ఇబ్బందులు పడ్డారని అన్నారు. పల్లెప్రకృతి వనం, డంపింగ్‌యార్డ్‌లు, స్మశాన వాటికలు, డబుల్‌బెడ్‌రూం, ప్రాజెక్టులు, రహదారుల పేరుతో పేదల భూములకు నష్టపరిహారం ఇవ్వకుండా ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని అన్నారు ప్రభుత్వ అధికారులు చేసిన తప్పుల కారణంగా రికార్డులు ఉద్దేశ్యపూర్వకంగా రాయడంతో లక్షలాది మందికి పాస్‌పుస్తకాలు రాలేదన్నారు. రాష్ట్రంలో 13లక్షల మందికి పాస్‌పుస్తకాలు ఇవ్వలేదని, క్యాబినెట్ కమిటీ తేల్చిందని అన్నారు. కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులను అమలు చేయడం ద్వారా ప్రభుత్వం సీలింగ్ బంజర్‌లను పేదలకు పంచాలన్నారు. 1973 భూ సంస్కరణ చట్టంలోని లోపాలను సరిదిద్దాలన్నారు. ధరణి చట్టంలోని లోపాలను సరిచేస్తూ శాసనసభలో ఆమోదించి చట్టం చేయాలని, వీఆర్‌వో వ్యవస్థను పునరుద్ధరించాలని, 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం అర్హులైన అందరికి హక్కు పత్రాలు ఇవ్వాలని వీరాంజనేయులు కోరారు.

కోదాడ




# ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం

కోదాడ రూరల్,ప్రభాతవార్త:



ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల కోదాడ పట్టణ ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం పట్టణంలని వాసవి భవన్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వంగవీటి రామారావు, తెల్లాకుల వెంకటేశ్వర్లు, ఇమ్మడి రమేష్, పైడిమరి నారాయణ రావు, ఒరుగంటి ప్రభాకర్, రాయపూడి వెంకటనారాయణ, యాద సుధాకర్, వందిరి సత్యనారాయణ, జగినీ ప్రసాద్, గాదంశెట్టి శ్రీను, పబ్బా గీత, కుక్కడపు బాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సొంత ఖర్చులతో ప్రజలకు త్రాగునీరు అందించడం అభినందనీయం

కోదాడ రూరల్,ప్రభాతవార్త:



గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను పరిష్క రించేందుకు శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చౌడం హనుమంతరావు చేస్తున్న కృషి అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్, పద్మావతి రెడ్డి అనారు. బుధవారం మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలో ప్రజలు త్రాగునీటి కొరకై పడుతున్న ఇబ్బందులను గమనించి ఉచితంగా ఏర్పాటు చేసిన మంచినీటి ట్యాంకర్‌ను వారు ప్రారంభించి మాట్లాడారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చౌడం హనుమంతరావు గ్రామంలో తన సొంత ఖర్చులతో సేవా కార్యక్రమాలు చేపట్టడం పట్ల వారిని ప్రత్యేక అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వర్రప్రసాద్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు పత్తిపాక వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, పారా సీతయ్య, ఎంపీపీ మల్లెల రాణి, జడ్పీటీసీ కృష్ణకుమారి, తొండాపూ సతీష్, మాజీ సర్పంచ్ గద్దల వెంకటేశ్వర్లు, ఖలీల్, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

మునగాల ప్రభాతవార్త:



మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ కాలనీ ఎంపీపీ ఎస్ పాఠశాలలో బుధ వారం స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయ వేష ధారణ ధరించి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ప్రతిభ కలిగిన విద్యార్థులను గుర్తించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాణి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కమ్మ సామాజిక వర్గానికి కార్పొరేషన్‌ను విస్మరించటం బాధాకరం

-వేమూరి సత్యనారాయణ

**మునగాల ప్రభాతవార్త:** మంగళవారం జరిగిన తెలంగాణ రాష్ట్ర కేబినెట్ సమావేశంలో కమ్మ సామాజిక వర్గానికి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయకుండా విస్మరించడం బాధాకరమని కోదాడ నియోజకవర్గ కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం మాజీ ఉపాధ్యక్షుడు డాక్టర్ వేమూరి సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.. ఆర్థికంగా వెనకబడి ఉన్న వారికి ఉపయోగపడే లాగా వెంటనే కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు చేసి అండగా నిలవాలని, అదేవిధంగా త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో కనీసం రెండు స్థానాలను కేటాయించాలని, వివిధ కార్పొరేషన్ పదవులలో ఇతర నామినేటెడ్ పోస్టులలో అవకాశం ఇవ్వాలని, ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి ఇతర మంత్రి వర్గ సభ్యులతో పాటు రాజకీయ ఐక్య వేదిక సంఘం పెద్దలు చొరవ చూపాలని విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు.

# కేలో ఇండియా రేసింగ్ టాలెంట్ ఐడెంటిఫికేషన్ ఆధ్వర్యంలో సహజ నైపుణ్య పరీక్ష

కోదాడ రూరల్,ప్రభాతవార్త:




ఎస్సార్ ప్రైమ్ స్కూల్‌లో కేలో ఇండియా రేసింగ్ టాలెంట్ ఐడెంటిఫికేషన్ ఆధ్వర్యంలో బుధవారం సహజ నైపుణ్య పరీక్షలు నిర్వహించారు. క్రీడా మంత్రి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే పరీక్షలను సీనియర్ కోచ్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జాతీయ కబడ్డీ క్రీడాకారులు నామా నరసింహారావు, సార్ ప్రైమ్ స్కూల్ జోనల్ ఇంచార్జ్ రణధీర్, ప్రిన్సిపాల్ మునీర్, ఏవో రఫీ, పీఈటీ సతీష్, సైదులు ప్రేమ్, స్వరూప్, లక్ష్మణ్, కుమారి, సైదాబీ, శ్రావణి, సురేష్‌కుమార్, ఆంజనేయులు, మస్తాన్, శివప్రసాద్, ఉపాధ్యాయులు, క్రీడాకారులు 150 మంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు అందుబాటులో కేఎన్‌బీ అకాడమీ

కోదాడ రూరల్,ప్రభాతవార్త:



కోదాడ ప్రాంత పేద మధ్యతరగతి నిరుద్యోగులు హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లకుండా కోదాడ పట్టణంలో స్థానికంగా పోటీ పరీక్షలకు ఉద్యోగాల ఎంపికలకు కేఎన్‌బి అకాడమీ ఏర్పాటు చేయడం అభినందనీయమని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని సూర్యాపేట రోడ్డు శ్రీనివాస థియేటర్ ఎదురుగా ఉన్నత విద్యావంతులు విషయ నిపుణులు కుదుముల సాయిపవన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేఎన్‌బీ అకాడమిని ప్రారంభించి మాట్లాడారు. అందుబాటులో ఉన్న ఉన్నత ప్రమాణాలు కలిగిన ఈ కోచింగ్ అకాడమీని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. తరగతులు ప్రారంభమవుతున్నాయని, పూర్తి వివరాలకు అకాడమీలో సంప్రదించాలని తెలిపారు. కంప్యూటర్ రంగంలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

# చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన

నడిగూడెం,మార్చి13, ప్రభాతవార్త :



చిరుధాన్యాల ప్రాముఖ్యతపై మండలంలోని సిరిపురం గ్రామంలో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం విద్యార్థులు బాలింతలు, గర్భిణీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు. పోషకాహారాన్ని తీసు కున్నప్పుడే బాలలు ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ అధికారులు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పోషకాహార ప్రాధాన్యతను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌లు, శ్రీలక్ష్మి, పద్మ, పంచాయతీ కార్యదర్శి సతీష్‌కుమార్, ఎంపీటీసీ జ్యోతి, ఏఎన్ఎంలు విజయకుమారి, ధనలక్ష్మి, ఉమ, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తు చేసుకోవాలి

నడిగూడెం,మార్చి13, ప్రభాతవార్త :

మండలంలోని సిరిపురం గ్రామంలో శ్రీకోదండరామస్వామి, శ్రీరంగనాయకస్వామి వారి దేవాలయంలో ధర్మకర్తల మండలి నియామకానికి గాను దేవాదాయ ధర్మాదాయ శాఖ నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి దళపతి తెలిపారు. ధర్మకర్తల మండలి నియామకానికి ఆసక్తి గల అభ్యర్థులు 20 రోజుల్లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. సహాయ కమిషనర్ దేవాదాయ, ధర్మాదాయ శాఖ నల్గొండ వారికి దరఖాస్తులు సమర్పించాలని ఆయన తెలిపారు. ఈ నెల 12న నోటిఫికేషన్ జారీ అయినందున 20రోజుల్లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి


కోదాడ టౌన్, ప్రభాతవార్త :

కమ్మ సామాజిక వర్గానికి ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కాకతీయ సేవా సమితి కోదాడ శాఖ బుధవారం డిమాండ్ చేసింది. ఆ సంఘ కార్యాలయంలో సంఘ అధ్యక్షుడు పెదనాటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కమిటీ సమావేశంలో పలువురు మాట్లాడుతూ .. కమ్మ సామాజిక వర్గంలో అనేకమంది దారిద్ర్య రేఖకు దిగువన ఉండి విద్య, వైద్య పరంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం ఇతర సామాజిక వర్గాలకు ఏర్పాటు చేస్తున్న 16 కార్పొరేషన్‌ల తరహా కమ్మ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి నిరుపేద కమ్మ సామాజిక వర్గాన్ని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఆ సంఘ కార్యదర్శి వేమూజు సురేష్, సభ్యులు పోటు రంగారావు, ముత్త వరపు రంగారావు, రావెళ్ళ సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-ఎంపీడీఓ నాగేశ్వరరావు

**అనంతగిరి ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన 6 గ్యారంటీల అమలు లోని గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాల కొరకు వివరాల సవరణలకు దరఖాస్తు, నూతన అభయహస్తం దరఖాస్తు స్వీకరణలకు గత కొన్ని రోజులుగా ప్రజా పాలన సేవా కేంద్రాన్ని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సూచించారు.

## ఘనంగా జడ్పీటిసి బలరామ్ జన్మదిన వేడుకలు

కట్టంగూర్,మార్చి 13 ప్రభాతవార్త



కట్టంగూర్ జడ్పీటిసి తరాల బలరామ్ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున జడ్పీటిసి ఇంటికి, పార్టీ కార్యాలయానికి విచ్చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు కేక్ కట్ చేసి శాలువాలు, పూలమాలలతో జడ్పీటిసి బలరామ్‌ను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, మండలపార్టీ అధ్యక్ష,కార్యదర్శులు ఊట్కూరి ఏడుకొండలు, వడ్డె సైదిరెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, మాజీ సర్పంచి గుర్రం సైదులు, దాసరి సంజయ్, పనస సైదులు, బీరెల్లి ప్రసాద్, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ జానిపాష, ఎంపిటిసిల ఫోరం గౌరవాధ్యక్షులు ఏడ్ల పురుషోత్తంరెడ్డి, బిఆర్ఎస్ మండల నాయకులు, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాలనర్సింహగౌడ్, మంగదుడ్ల వెంకన్న, చెరుకు నర్సింహ, గాదగోని మురళి, అంతటి శ్రీనివాస్, గాదెపాక కన్నయ్య, మునుగోటి ఉత్తరయ్య, అంతటి నగేష్, పోతరాజు నగేష్, బండారు గణేష్, శ్రీరామోజు సత్యనారాయణచారి, గుండాల శ్రీను, పోగుల సాయి, ముప్పిడి యాదయ్య, దేవరకొండ నరేష్, వల్లపు నల్లమాద సైదులు, బెల్లి సుధాకర్‌లతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని జడ్పీటిసి బలరామ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్ఎస్‌సి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ

కట్టంగూర్,మార్చి 13,ప్రభాతవార్త




మండలకేంద్రంలోని జడ్పీ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులకు జిఎంఆర్ సంస్థ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం పరీక్షా సామగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ పెన్నులు పెన్సిళ్లు స్కేలు ఉచితంగా అందజేయడం అభినందనీయమని విద్యార్థిని విద్యార్థులు పదోవ తరగతి లో100% ఫలితాలు సాధించాలని ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య ఆకాంక్షించారు. విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని ఉచితంగా అందజేసినందుకు జియంఆర్ సంస్థ ప్రతినిధులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని ఉపాధ్యాయ బృందం, జిఎంఆర్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలే లయన్స్‌క్లబ్ లక్ష్యం

కట్టంగూర్, మార్చి 13,ప్రభాతవార్త



సేవా కార్యక్రమాలే లయన్స్‌క్లబ్ లక్ష్యమని లయన్స్ క్లబ్ నల్లగొండ ప్రెసిడెంట్ ఎల్వీ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని ఈదులూరు ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు లయన్స్ క్లబ్ నల్లగొండ ఆధ్వర్యంలో పరీక్షా సామగ్రిని అందజేశారు. ఈకార్యక్రమానికి ఎల్వీ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు కె.వి.ప్రసాద్, నిమ్మల పిచ్చయ్య, మందడి నర్సిరెడ్డి, వీరవెల్లి సత్యనారాయణ, మొగుళ్లపల్లి భాస్కర్, మాజీ సర్పంచి అయితగోని వెంకట్‌నారాయణ, జిహెచ్ఎంలు అంబటి అంజయ్య,కక్కిరేణి భద్రీనారాయణ, వాణి మేడమ్ తదితరులు పాల్గొన్నారు.

## డిండి యువత చేయూత

డిండి,మార్చి 13,ప్రభాతవార్త



డిండి యువత చేయూత అనే నినాదం తో డిండి గ్రామంలో ఎవరు మరణించినా కుల మత బేధం లేకుండా ప్రతి ఒక్కరికి ఏదో ఒక విధంగా సహకరించాలన్న దృఢ సంకల్పంతో 19 మంది సభ్యులతో ఈ గ్రూప్ ఏర్పడింది. ఈసందర్భంగా గ్రామానికి చెందిన చింతపల్లి కుమార్ మృతి చెందడంతో ఆ కుటుంబానికి రూ.పదివేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్య క్రమంలో గ్రూప్ సభ్యులు పున్న దినేష్, బాదమోని శ్రీనివాస్‌గౌడ్, ఎ.టి.కృష్ణ, జబ్బు శ్రీశైలం, నూకం వెంకటేష్, పున్న లక్ష్మణ్,అబ్దుల్ ఖయ్యూమ్, నూనె జనార్దన్, కొంపల్లి వేణుగోపాల్,కొట్ర మధు,దుబ్బ రవి,గౌస్, గుర్రం శేఖం,మల్లేష్, మునగపాటి శ్రీను, బికుమాండ్ల రంగయ్య,నూకం అంజనేయులు,బోల్లే శైలేష్, రమేష్ గోల్డ్, సింగజోగి శివశంకర్(కరెంట్) తదితరులు పాల్గొన్నారు.

## డిండి మండలంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

డిండి,మార్చి 13,ప్రభాతవార్త



డిండి మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెరుకుపల్లి గోనబోయినపల్లి ప్రతాప్‌నగర్ పాఠశాలలో యన్‌యస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్ ఆద్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి,జయరాజు, లెనిన్ బాబు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎన్‌యస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్ ఆధ్వర్యంలో తవక్లపూర్ రహమంతపూర్ హై స్కూల్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, పూర్తి మెటీరియల్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి తూమ్ శేఖర్‌రెడ్డి,మాజీ సర్పంచి వంకేశ్వర ం అలివేలు వెంకటయ్య, మాజీ సర్పంచ్ జంతుక వెంకటయ్య,మాజి వార్డ్ మెంబర్ వనీకేశ్వరం జ్యోతి రాజేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు నల్లవెల్లి సీతారాం రెడ్డీ, కుర్మేటి లాలయ్యా, నేనవత్ చంద్యా, చేనమోని ఆంజనేయులు, బొడ శ్రీరాములు, అనమల్ల గోవర్ధన్, పాఠశాల ప్రధానోధ్యాయులు, ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు,

## విద్యార్థులు ఏకాగ్రతతో చదివి మంచి ఫలితాలు సాధించాలి

నార్కట్‌పల్లి, మార్చి 13 ప్రభాతవార్త



విద్యార్థులు ఏకాగ్రతతో చదివి నూరు శాతం ఫలితాలు సాధించాలని ఆసరా స్వచ్ఛంద స ంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ అన్నారు.త్వరలో జరుగనున్న పది పరీక్షలకు హాజరుకానున్న మండలంలోని మాంద్ర గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సంస్థ ఆధ్వర్యంలో బుధవారం పరీక్షా ప్యాడ్లు, పెన్నులు మరియు భవిష్యత్ ప్రణాళిక పుస్తములను పాఠశాల ప్రదానోపాధ్యాయులు జె.కృష్ణయ్యతో కలిసి అందజేసి మాట్లాడారు.పదో తరగతిలో సాధించే మార్కులు భవిష్యత్తుకు ఎంతో కీలకమని, విద్యార్థులు నిరంతరం కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని అన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.సరోజిని దేవి, సిహెచ్ శ్రీనివాస్, ఎండి ఖదీర్, పి.కృష్ణమూర్తి, జె.వెంకన్న, ఎండి హమీద్ మరియు సంస్థ సభ్యులు లెనిన్, శ్రీకాంత్, ఎల్లాచారి, లింగస్వామి, అర్జున్, రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పొనుగోడు అభివృద్దే లక్ష్యం - కటకం వేణు

గరిడేపల్లి, మార్చి 13 ప్రభాతవార్త



మండలంలోని పొనుగోడులో ఎన్ఆర్ఇజిఎస్ పథకం కింద మంజూరైన పదిలక్షలతో నిర్మిస్తున్న రోడ్డు పనులను కటకం జోగయ్య ఫౌండేషన్ ఛైర్మన్ కటకం వేణు బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు పొనుగోడు అభివృద్ధే ధ్యేయంగా పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అండతో గ్రామంలో మౌలిక వసతుల కల్పించేవిధంగా కృషి చేయనున్నట్లు తెలిపారు.సిసి రోడ్డు నిర్మాణానికి 10లక్షల నిధులు మంజూరు చేసిన మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గడ్డిపల్లి సర్పంచు సుందరి నాగేశ్వరరావు, అలుగుబెల్లి రవీందర్‌రెడ్డి, ఏడిపాల సత్యనారాయణరెడ్డి,నక్క మట్టయ్య, కోడి మల్లయ్య, ఆవుల నాగయ్య, పోలంపల్లి సైదులు, చామకూరి గురుస్వామి, చామకూరి సుధాకర్,అలుగుబెల్లి దేవిరెడ్డి, అందె వెంకటేశ్వర్లు, జోగు శంభిరెడ్డి, బిల్లా వెంకటేశ్వర్లు, బాల్తు రామనాథం, మచ్చ కృష్ణయ్య, నేలపట్ల సుదర్శనం, మచ్చ హుస్సేన్,చామకూరి వెంకన్న, మన్నెం వేణు, నక్క సైదులు, అనంతు నవీన్, పాపగంటి సందీప్, బత్తిని ప్రశాంత్, షేక్ మస్తాన్, షేక్ సైదులు, బాల సైదులు పాల్గొన్నారు.

## కార్పోరేషన్ల ఏర్పాటు పట్ల హర్షం - ధనుంజయనాయుడు

గరిడేపల్లి,మార్చి 13 ప్రభాతవార్త



బిసి,ఎస్సీ,ఎస్టీలకు కార్పోరేషన్‌లు ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు బిసిహక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధూళిపాల ధనుంజయనాయుడు తెలిపారు. బుధవారం ఆయన గరిడేపల్లిలో విలేకరులతో మాట్లాడుతు ఎన్నొ దశాబ్దాల కాలంగా మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని అనేక సందర్భంలో రాష్ట్ర వ్యాప్తంగా వినతిపత్రాలు, ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు, నిరసన ప్రదర్శనలు నిర్వహించినప్పటికి గత ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. మున్నూరుకాపు, పద్మశాలి, పురగిరి క్షత్రియ,లింగాయత్, మేరే, గంగపుత్ర, కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఆర్థికంగా వెనుకబడి ఉన్న వర్గాలను ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుకు రావడం ఎంతో సంతోషకరమన్నారు. బిసిలతో పాటు కొమరంభీమ్, ఆదివాసి, సంత్‌సేమాలాల్, ఏకలవ్య కార్పోరేషన్ ఏర్పాటుచేయడం సాహసోపేతమైన నిర్ణయమని ఆయన అభివర్ణించారు. నూతనంగా ఏర్పాటు చేసిన కార్పోరేషన్ల ద్వారా యువతకు ప్రాధాన్యత కల్పించి వారందరికి నచ్చిన వృత్తిలో శిక్షణ ఇచ్చి రుణ సదుపాయం కల్పించేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ఆర్యవైశ్య ఫెడరేషన్ ఏర్పాటు చేయడం హర్షనీయం

చౌటుప్పల్, మార్చి 13 ప్రభాతవార్త



రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్యవైశ్యుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఆర్యవైశ్య ఫెడరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఆర్టీసి బస్టాండ్ ముందు సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో 18వ వార్డు కౌన్సిలర్ కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, మంచికంటి భాస్కర్‌గుప్తా, కాంశెట్టి చంద్రశేఖర్, పాలగుడు వెంకన్న, సోమవరపు సత్తయ్య, నాంపల్లి శ్రీనివాస్, దాచెపల్లి రాజు, దాచెపల్లి శ్రీనివాస్, ఈశ్వర్, భాస్కర్, కేదారినాధ్, అంజయ్య, కృష్ణమూర్తి తదితరులున్నారు.

# ప్రభుత్వాలు మారినా ప్రజల తల రాతలు మారడంలేదు

**40 సంవత్సరాలు అవుతున్నా టీచర్స్ కాలనీకి కనీస వసతులు కరువు**

**..ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు**

**...పట్టించుకోని అధికారులు**

*చండూరు,13మార్చి,(ప్రభాతవార్త):*

ప్రభుత్వాలు మారినా ,నాయకులు మారినా ప్రజల తల రాతలు మారడంలేదు.కనీస వసతులు కల్పించడంలో నాయకులు,అధికారులు విఫలం అయ్యారు.చండూరు పట్టణంలో గత బస్టాండ్‌కు అతి సమీపంలో గత రెండో వార్డులోని శ్రీనివాస టీచర్స్ కాలనీ ఏర్పడి దాదాపు 40 సంవత్సరాలు అవుతోంది. కాలనీకి ఒక్క సిసి రోడ్డులేదు,డ్రైనేజి సంబందించి మోరీలు అసలే కట్టలేదు. 10 సంవత్సరాల క్రితం కరెంటు లేక పక్కకాలనీ నుండి విద్యుత్ కనెక్షన్ తీసుకోవడంకోసం కరెంటు స్తంభాలు లేక కర్రల సహాయంతో కొన్ని సంవత్సరాలు గడిపారు. సిసి రోడ్ల కోసం,మోరీలకోసం కొలతలు వేశారు,పని మాత్రం మరుస్తున్నారు. వచ్చి పోయే నాయకులకు,అధికారులకు తమ గోడు వినిపించడమే కాని సమస్యలు పరిష్కారం కాకపోవడంతో కాలనీవాసులు ఆవేధన చెందుతున్నారు. సంవత్సరంలో మూడుసార్లు పని జరుగుతుంది.గతంలో చాలా సార్లు కొలుచుకు పోవడం జరిగింది.కానీ పని మాత్రం అంతమాత్రం.ఇవే కాకుండా కొన్ని సంవత్సరాలుగా కాలనీవాసులు నీళలన లేక బోరింగ్‌లతో తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు.ఇకనైనా సిసి రోడ్లు,మోరీలు తదితర కాలనీ సమస్యలు తీరి తమ ఇబ్బందులు తొలుగుతాయని కాలనీ ప్రజలు ఎదురు





చూస్తున్నారు. ఎలక్షన్ లప్పుడు నాయకులు వస్తూవుంటారు.సిసి రోడ్డు వేస్తాం,మోరీలు కడతాం అని చెప్పడమేకానీ , ఎన్నికలు అయిపోయాగానే ఇచ్చిన మాట మర్చిపోతున్నారని ఆవేధన చెందుతున్నారు.సరైన డ్రేనేజీలు లేక దోమలు,ఈగలతో ,కంపచెట్లు,మురికి కాలువలతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం పలుమార్లు ప్రజా ప్రతినిధులు,అధికారులకు దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని వాపోయారు.ఇకనైనా నూతన కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో తమ ఇబ్బందులు తొలుగుతాయని భావిస్తున్నారు. తమ కాలనీకి మోరీలు,సిసి రోడ్ల నిర్మాణం చేయాలని ఆ కాలనీవాసులు వేడుకుంటున్నారు.

## అగ్నిప్రమాదంలో ఇల్లుకోల్పోయిన బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**....బిఆర్ఎస్ గ్రామశాఖ**

**చండూరు రూరల్,13మార్చి,ప్రభాతవార్త:** సోమవారం ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదం వల్ల గ్రామానికి చెందిన భూతం వెంకటేశం ఇల్లు పూర్తిగా కాలిపోయింది.ఆయన ఇంటితోపాటు బియ్యం,ఇతర నిత్యావసర సరుకులు,వస్తువులు పూర్తిగా కోల్పోయి రోడ్డున పడి దిక్కుతోచని స్థితిలో ఉండటంతో ,ఆ కుటుంబాన్ని స్థానిక బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో నాయకులు బుధవారం పరామర్శించి వారికి పార్టీ తరుపున 20వేల రూపాయల ఆర్థిక సహాయం, బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. సహాయం అందించినవారిలో మండల పార్టీ అధ్యక్షులు పాటల వెంకన్న, గ్రామశాఖ అధ్యక్షుడు దోటి శ్రీనివాసులు, తాజా మాజీ సర్పంచ్ మెండు



ద్రౌపతమ్మ వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ ఊరుగండ్ల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు జాల వెంకటేశం, మెరుగు అంజయ్య,జాల రామకృష్ణ, మెండు బ్రహ్మ నందరెడినడ, గాలెంక రాంబాబు, కట్ట సైదులు, చొప్పరి లింగస్వామి, కట్ట రమేష్, గాదెపాక జంగయ్య, సరిపల్లి రమేష్, గుంటెకంపు విజయ్ కుమార్, జహంగీర్, కట్ట దుర్గాప్రసాద్,గోపాల్,స్వామి, రమేష్, రంజిత్, సతీష్,తదితరులు ఉన్నారు.

## దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు



**చింతపల్లి,13మార్చి,ప్రభాతవార్త:** వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొండూరు పవన్‌కుమార్ అన్నారు. తక్కలపల్లి గ్రామంలో గ్రామ ఎఫ్ఆర్ఎస్ చైర్మన్ , మాజీ ఉప సర్పంచ్ మేతరి శోభరాణి ఏసు ఏర్పాటు చేసిన చలివేంద్రం కేంద్రాన్ని బుధవారం కొండూరు పవన్‌కుమార్ ప్రారంభించి మాట్లాడుతూ ఎండలు విప రీతంగా ఉన్న కారణంగా ప్రజల దాహార్తిని దృష్టిలో పెట్టుకుని చలి వేంద్రం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. చలి వేంద్రంలో ప్రతిరోజు స్వచ్ఛమైన తాగునీటిని అందించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు పొగాకు శ్రీశైలం,సర్పంచ్ సత్తమ్మ మారయ్యగౌడ్, మాజీ సర్పంచ్ గుండ్లపల్లి నరసింహారెడ్డి, మాజీ ఎంపిటిసిలు ,మాజీ సర్పంచులు,ప్రజా ప్రతినిధులు,గ్రామ యువకులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజుల ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం వ్యక్తం

**నాగారం, మార్చి 13, ప్రభాతవార్త:-** తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి మరియు మంత్రి వర్గం ముదిరాజ్‌లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల మెపా ముదిరాజ్ ఎంప్లాయస్ మరియు ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి దాసరి వీరన్న హర్షం వ్యక్తం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ముదిరాజ్‌ల చిరకాల కోరిక అయినటువంటి బిసి-డి నుండి బిసి-ఏకు మార్చాలని కోరారు. గతంలో వైస్సార్ ప్రభుత్వం ఇచ్చిన జివో నెంబర్ 15 అమలు పర్చాలి అని అన్నారు. విద్య, ఉద్యోగ రంగాలలో ముదిరాజ్‌లు ముందు వరుసలో ఉండాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాదాసు నర్సింహ ముద్దెరబోయిన కృష్ణ మరియు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి జెడ్పీటిసి బాలు నాయక్

*చందంపేట,13మార్చి,(ప్రభాతవార్త):*



దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఆధ్వర్యంలో హస్తం గూటికి చేరనున్నట్లు నేరేడు గొమ్ము జెడ్పీటిసి కేతావత్ బాలు నాయక్ తెలిపారు.బుధవారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ బిఆర్ఎస్ పార్టీని విడి కాంగ్రెస్ పార్టీలో తనతోపాటు కొంతమంది ఎంపిటిసిలు ,సర్పంచు లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చేరనున్నట్లు తెలిపారు.బిఆర్ఎస్ పార్టీలో జెడ్పీటిసిగా ఉండి ఏమీ అభివృద్ధి చేయలేదని,నేరేడుగొమ్ము అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవు తుందన్నారు. నక్కలగండి ప్రాజెక్టు పూర్తి కావాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు.మండలంలోని భూసమస్యలు తీవ్రంగా ఉన్న ధరణి సమస్యల వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని,కానీ నేటికి అవి సరి చేయకపోవడం జరిగిందని,ప్రభుత్వం కాలయాపన చేసిందని అన్నారు.పలు అభివృద్ధి కార్యక్రమాలు జరగాలంటే కాంగ్రెస్‌పార్టీతో, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌తోనే సాధ్యమవుతుందని అన్నారు.

## అలరింపజేసిన 'గాయత్రి' చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు

**చౌటుప్పల్, మార్చి 13 ప్రభాతవార్త:** చౌటుప్పల్ పట్టణంలోని శ్రీ గాయత్రి ఉన్నత పాఠశాల రెండో వార్షికోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ బందారు మయూర్‌రెడి ,డ కరస్పాండెంట్ బీమిడి సుభాష్‌రెడ్డి, ఇంచార్జ్ త్రిషాలదేవి, ప్రధానోపాధ్యాయులు చెన్నగోని ఆంజనేయులు పాల్గొని మాట్లాడుతూ చిన్న తనం నుంచే ఉత్తమ క్రమశిక్షణతో ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. విద్యతో పాటు సాంస్కృతిక, క్రీడల్లో సైతం రాణించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు చేసిన నృత్యాలు, ఉపన్యాసాలు డ్యాన్సులు సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# మునుగోడు వార్త

## పోషణ్ పక్వాడా కార్యక్రమం

**...పోషకాహారంపై అవగాహన**



**చండూరురూరల్,13మార్చి,ప్రభాతవార్త:** చండూరు మండలం బోడంగిపర్తి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత డాక్టర్ మాన రాజు,హెల్త్ సూపర్వైజర్ వెంకటరమణల ఆధ్వర్యంలో చిరుధాన్యాలు,స్థానిక ఆహార పదార్థాలతో తయారు చేసిన వంటకాలపై అవగాహన కల్పించారు. అదనపు పోషకాహారం,గృహ సందర్శన, పరిశుభ్రత,పసి పిల్లలకు తల్లిపాలు ఇచ్చేటప్పుడు పాటించాల్సి సరైన పద్దతుల గురించి గర్భిణీల కోసం ఏఎన్‌సి పరీలపై అవగాహన,పోషకాలు అందించడం తదితర విషయాలపై అంగన్వాడీ పిల్లలతో ప్రదర్శన చేయించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సునీత, మణెమ్మ, విజయనిర్మల,సునీత,జగదీశ్వరి, అస్మాబేగం, ఆయాలు సంధ్య, మనిషా, సరస్వతి, ఆశావర్కర్ రోజా, అంగన్వాడీ పిల్లల తల్లిదండ్రులు,గర్భిణీలు,తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి మండలవాసికి డాక్టరేట్

*చింతపల్లి,13మార్చి,(ప్రభాతవార్త):*



చింతపల్లి మండలం వింజమూరు గ్రామానికి చెందిన కానుగుల రాములు,సుగుణమ్మల కుమారుడు కానుగుల సత్యం భార్య మహేశ్వరం ప్రవీణ ఆదిలాబాద్ జిల్లా పెద్దవాగు బెసిన్‌లో భూగర్భజలాలపై పరిశోధన చేశారు.పరిశోధన పూర్తయినందున ఉస్మానియా యూనివర్సిటీ మహేశ్వరం ప్రవీణకు పిహెచ్‌డి ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన పిహెచ్‌డి పరిశోధనకు సహకరించిన గైడ్ ప్రొఫెసర్ ఎంఎన్ రెడ్డి, హెచ్ఓడి ప్రొఫెసర్ జి.ప్రభాకర్, చైర్మన్ ఆఫ్ జియాలజీ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ కె.శ్రీను,ప్రొఫెసర్ పాండురంగారెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ పరిశోధన పూర్తయి డాక్టరేట్ రావడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు.ఈ సందర్భంగా పలువురు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎకొరిమి ఓంకారంకు సన్మానం

*చండూరు,13మార్చి,(ప్రభాతవార్త):*

చండూరు కాంగ్రెస్ పార్టీ మండల కమిటికి మండలాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కొరిమి ఓంకారంను యూత్ కాంగ్రెస్ కమిటి నాయకుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పొట్టిపాక శ్రీను, భూపాక శంకరన,విష్ణు,కావలి శేఖర్, గంట స్వామి, గోల్కొండ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# విశ్వగురువుగా భారతావనిని ఆవిష్కరించేందుకు యువత ముందుండాలి

## యువ సంవాద్ 2047లో వక్తలు




**నార్కట్‌పల్లి, మార్చి 13 ప్రబాతవార్త**

బాధ్యతలు గుర్తెరిగి తమ హక్కులను కాపాడుకుంటూ రాజ్యాంగ విలువలను పరిరక్షించాలని, అనునిత్యం అధ్యయనంలో తలమునకలై దేశం ఎదుర్కొంటున్న సవాళ్ళను బాధ్యతగా స్వీకరించి పరిష్కారాలు కనుక్కొని దేశానికి విలువైన మానవ వనరులుగా సేవలందించాలని మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం మాజి పాలక మండలి సభ్యులు బోయపల్లి కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం ఎన్ఎస్ ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ సంవాద్ 2047 కార్యక్రమానికి ఓఎస్డీటువిసి అచార్య కొప్పుల అంజిరెడ్డి మరయిఉ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా॥మద్దిలేటితో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయి కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన భారత్ యొక్క పంచ ప్రాణాలు అంశంపై విద్యార్ధులకు వివరించారు వక్తలు. యువత నిర్లిప్త స్థబ్దత ఆవరించినప్పుడే నిరంకుశత్వం ప్రబలుతుందని ప్రపంచ చరిత్రలో అనేక ఉదంతాలు ఇందుకు నిదర్శనమని విద్యార్థులకు వివరించారు. దేశానికి పెను సవాళ్ళుగా ఉన్న అవినీతి , అనారోగ్యం, నిరోరాస్యత మరియు నైపుణ్య లేమి వంటి అంశాలను అధిగమించి ముందుకు నడపడంలో యువత ప్రధాన భూమిక గా ఉండాలని భారత దేశానికి విశ్వగురువుగా ఆవిష్కరించాలని ఆయన అన్నారు. కొప్పుల అంజిరెడ్డి మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం పెరగాలని, వృత్తి పట్ల ఆసక్తి చిత్తశుద్ధి కలిగి స్వీయ అభివృద్ధితో పాటు దేశాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. యువత ఆలోచన వైఖరుల్లో మార్పు రావాలపి వలసవాద బానిస స్వభావాల నుండి బయటపడి స్వేచ్ఛ భారతాన్ని శ్రేష్ట భారతిగా ఆవిష్కరించాలని కోరారు. యువతలో సహజంగా ఉండే చలన శలత నైపుణ్యాలను దేశాభివృద్ధికి వినియోగించాలని డా॥మద్దిలేటి సూచించారు. యువ సంవాద్ యొక్క పంచ ప్రాణ సూత్రాలను విద్యార్దులకు వివరించారు. వసవాద బానిస స్వభావాలనుండి బయటపడడం, దేశం యొక్క వారసత్వ సంపద పట్ల గౌరవవ, ఐక్యత సంఘీభావం పౌరుల యొక్క బాధ్యతలు, అభివృద్ధి చెందిన భారత్ యొక్క లక్ష్యాలను విద్యార్ధులకు వివరిస్తూ వారి యొక్కభాగస్వామ్య పాత్రను గుర్తు చేశారు. అనంతరం విద్యార్ధులకు నిర్వహించిన వ్యాసరచన వకృత్వ పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో డా॥వగ్గు సైదులు, డా॥నీలకంఠం శేఖర్, నాగరాజు, నాగార్జున తదితర అధికారులు అధ్యాపకులు, విద్యార్ధులు పాల్గొన్నారు.




# తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి

## ప్రధానోపాధ్యాయురాలు పద్మజ




**చిట్యాల రూరల్, మార్చి 13, ప్రభాతవార్త:** తల్లిదండ్రుల కలలను విద్యార్థులు సాకారం చేయాలని, చదువును, నిర్లక్ష్యం చెయొద్దని ప్రధానోపాధ్యాయురాలు పద్మజ సూచించారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు తొమ్మిదో తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థుల జీవితాల్లో పదో తరగతి తొలిమెట్టు అని, కష్టపడితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని అన్నారు. ఈనెల 18 నుండి జరగనున్న వార్షిక పరీక్షలు బాగా రాసి మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యా కమిటి మాజీ వైస్ చైర్మన్ నీలకంఠం నరేష్, ఆవుల జానయ్య, పంతంగి వెంకటేశం, ఉపాధ్యాయులు బుగ్గోజు రామలింగచారి, లచ్చిరెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, శకుంతల, కైలాసం, జ్ఞానేశ్వరి చారి, విజయ, సంతోష, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మొల్లమాంబ జయంతి ఉత్సవాలు

**నార్కట్‌పల్లి, మార్చి 13 ప్రబాతవార్త**



తొలితెలుగు కవయిత్రి మొల్లమాంబ 15వ శతాబ్దానికి చెందిన మహోన్నత వ్యక్తి అని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం కార్యదర్శి రాధారపు భిక్షపతి అన్నారు. బుధవారం మొల్లమాంబ 582వ జయంతి ఉత్సవాలను నార్కట్‌పల్లి కుమ్మర సంఘం ఆధ్వర్యంలో సంఘం భవనంలో ఘనంగా న్విహించారు. ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయి మాట్లాడుతూ ఆనాటి కాలంలో మహిళలలో అభ్యుదయ భావాలు కల్గించిన మాతృమూర్తి, ఆకాలంలో స్త్రీ కవిత్వంపై శూద్ర కవిత్వంపై పూర్తిగా నిషేధం ఉన్నా, స్త్రీలు సాహిత్యంలో తక్కువ కాదని నిరూపించిందని ఆయన అన్నారు. 871 శ్లోకాలతో 8 ఖండాలతో సామాన్యులకు సైతం అర్ధమయ్యే రీతిలో సంక్షిప్తంగా సరళభాషలో ఐదు రోజులలోనే అందరికీ అర్ధమయ్యేటట్లుగా రామాయణాన్ని రచించిన తొలి తెలుగు కవయిత్రి మొల్ల అని అన్నారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు నిమ్మనగోటి వెంకన్న, ప్రధాన కార్యదర్శి రాధారపు రమేశ్, రాధారపు దేవయ్య, బండారు శ్రీనివాస్, బండారు సత్యనారాయణ, రాధారపు వెంకటయ్య, రాధారపు మల్లేషం, రాధారపు భిక్షం, రాధారపు వీరస్వామి, కొడిమాల జానకి రాములు, రాజవరపు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మొల్లమాంబ జయంతి వేడుకలు



**చిట్యాల, మార్చి 13, ప్రభాతవార్త:** తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను చిట్యాల పట్టణంలో శ్రీ భవాని కుమ్మర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం గౌరవ అధ్యక్షులు బొడ్డుపల్లి చంద్రశేఖర్ అధ్యక్షుడు కంభంపాటి నరసింహ, మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ సలహాదారులు అరూరి సత్తయ్య, అరూరి శ్రీనివాస్, కోశాధికారి కంభంపాటి నరసింహ, ఊట్కూరు బాలకృష్ణ, అరూరి భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

# చిరు ధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం

**చిట్యాల రూరల్, మార్చి 13, ప్రభాతవార్త:**



చిరుధాన్యాల వినియోగంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ పి. రోజా అన్నారు. చిట్యాల మండలంలోని ఉరుమడ్ల, వెలిమినేడు, వట్టిమర్తి గ్రామాల్లో బుధవారం అంగన్వాడీ కేంద్రాల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్లీచైల్డ్ కేర్ అండ్ ఎడ్యుకేషనల్ (ఈసిసీఈ) ప్రాముఖ్యత, యాంటి నాటల్ చెకప్స్(ఏఎన్‌సి) పరీక్షలు, పోషకాహారం, చిరు ధాన్యాలపై గర్భిణీలు, బాలింతలు, మహిళలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న పోషకాహార సామాగ్రితో ప్రత్యేకంగా అలంకరించారు. ఉరుమడ్లలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల్లో పోషక లోపం లేకుండా ప్రభుత్వం పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. చిరుధాన్యాలు వాడకం, వీటి ప్రయోజనంతో మెరుగుపడే ఆరోగ్య విధానం వివరించారు. చిరుధాన్యాలు తినడం వల్ల ఎక్కువ పోషకాలు అందుతాయని తెలిపారు. ఎదిగే చిన్నారులకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ మనీష, స్రవంతి, ఏఎన్ఎం నాగరాణి, విజయ, అంగన్వాడీ టీచర్లు అంజమ్మ, లలిత, ధనమ్మ, అండాలు, పద్మ, సునీత, ధనలక్ష్మి, ఇందిరా, అరుణ, ఆశాకార్యకర్తలు పుష్పలత, పద్మ, నర్మద, రజిత తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి

**నార్కట్‌పల్లి, మార్చి 13 ప్రబాతవార్త**

తెలంగాణలో జరుగుతున్న అరాచక పాలనను ఎండకట్టి అందిరికీ ఇందిరమ్మ పాలననందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఇచ్చిన మాట మేరకు ఆర్య వైశ్య కార్పొరేషన్‌ను ప్రకటించి మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని నార్కట్‌పల్లి ఆర్యవైశ్యులు కీర్తించారు. గుధవారం ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రకటించిన సందర్భంగా నార్కట్‌పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఇడుకుళ్ళ భిక్షమయ్య ఆధ్వర్యంలో స్థానిక వాసవీ భవన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నియోజకవర్గ శాసన సభ్యులు వేముల వీరేశంల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి వారికి ధన్య వాదాలు తెలిపి ఆనందోత్సాహాలను వ్యక్తం చేశారు. కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన నాయకులకు ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా వాసుదేవ్, దోపాటి ప్రసాద్, దోపసాటి కోటయ్య, దోసపాటి వేణు, నల్లగొండ శ్రీనివాసులు, కర్నాటి శ్రీనివాస్, ఇడుకుళ్ళ సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# తిరుమలనాథ స్వామి కళ్యాణోత్సవ కరపత్రాలు ఆవిష్కరణ



**చిట్యాల రూరల్, మార్చి 13, ప్రభాతవార్త:** చిట్యాల మండలం లోని పెద్దకాపర్తి గ్రామంలో ఈనెల 18 నుంచి నిర్వ హించనున్న శ్రీశ్రీశ్రీ భూసమేత తిరుమలనాథ స్వామి వారి కళ్యాణ మహో త్సవ ఆహ్వాన పత్రికలు, గోడ ప్రతులను ఎమ్మెల్యే వేముల వీరేశం నకిరేకల్‌లోని క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఉత్సవాలను శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించాలన్నారు. ఉత్సవ తొలి ఆహ్వాన పత్రికను దేవస్థాన చైర్మన్ ఓర్సు రాజ్ కుమార్ స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, డిసిసి మాజీ ఉపాధ్యక్షులు కందిమల్ల శిశుపాల్‌రెడ్డి, నాయకులు నూతి వెంకటేశం, నీలకంఠం నరేష్, గంట్ల రవీందర్, నీలకంఠం లింగస్వామి, ఎదుళ్ళ అజిత్‌రెడ్డి, నాయకులు, ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోషణ్ భీ పడాయి భీ అవగాహన కార్యక్రమం

**కేతేపల్లి, మార్చి 13, ప్రభాతవార్త:**

కేతేపల్లి మండలం కొర్లపహాడ్ గ్రామంలో, పోషణ్ భీ పడాయి భీ ప్రోగ్రాం సిడిపిఓ అస్త్రం అంజు మాట్లాడుతూ చిరు ధాన్యాలు అయిన కొర్రలు, సామాలు ఉదలు, అరికెలు, అండు కొర్రలు రోజు మనం ఆహారం తీసుకోవాలి రక్తహీనత తగ్గించడానికి గిరిజన గ్రామంలో చిరుధాన్యాలు స్థానిక ఆహార సాంప్రదాయాలుపై అవగాహన 1000 రోజులు ఒక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. యం.కళావతి సూపర్వైజర్, ప్రేమ్‌కుమార్ బ్లాక్ కోఆర్డినేటర్ అంగన్వాడీ టీచర్లు తల్లులు పాల్గొన్నారు.



## నల్లగొండ వార్త

# ఎండిపోయిన చెరువులు, కుంటలు

**- అడుగంటిన భూగర్భ జలాలు**

**- వేసవిలో తప్పని నీటి ఎద్దడి**



**నేరేడుచర్లటౌన్ మార్చి 13 ప్రభాతవార్త :** నాగార్జునసాగర్ ఎడమ కాలువపరిధిలో ఈ ఏడాది వర్షాభావ పరిస్తితులు నెలకొని సాగర్ ప్రాజెక్ట్‌లో నీరు లేకపోవడంతో ఆయకట్టుపరిధిలోని అన్ని కుంటలు, చెరువులు నీరు లేక భూగర్భజలాలు అడుగంటి పోయాయి. నేరేడుచర్ల మండలంలోని అనేక గ్రామాలలో చెరువులు, కుంటలు నీరులేక ఏడారి ప్రాంతంగా తయారుకావడంతో ప్రస్తుతం వేసవికాలంలో మంచినీటి సమస్యలు తీవ్రమయ్యే పరిస్తితి నెలకొంది. గతంలో సాగర్‌నీరు విడుదలైన సమయంలో ఏప్రిల్ నెలాఖరు వరకు కాలువల ద్వారా నీటి సరఫరా ఉండటంతో ఆయకట్టు ప్రాంతంలో తాగునీటి సమస్య ఉత్పన్నమయ్యేది కాదు. కానీ ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితుల వలన ఇప్పటికే ఎండలు తీవ్రతరం కావడంతో ఉన్న కాస్త నీటివనరులు అడుగంటి పోయి తాగునీటి సమస యలు పెరుగుతున్నాయి. ఈ సంవత్సరం సాగర్ ప్రాజెక్ట్‌నుండి నీరు విడుదల చేయని పరిస్థితి ఉన్నందున ప్రభుత్వం సాగునీరు విడుదల చేయడం కుదరదని, పంటలు వేయవద్దని సూచించినా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో వానాకాలంలో 1లక్ష 36వేల 800 ఎకరాలు, యాసంగిలో 90వేల 250 ఎకరాలలో సాగుచేశారు. వానాకాలంలో సాగుచేసిన పంటకు పూర్తిస్థాయిలో నీరందగా యాసంగి పంటకు నీరులేని పరిస్థితి ఏర్పడి దిగుబడి తగ్గడమే కాకుండా నాణ్యత తగ్గి రైతులు నష్టపోతున్నారు. యాసంగిలో వేసిన పంటను కాపాడుకోవడానికి నియోజకవర్గంలో ఇప్పటి వరకు 2వేల బోర్లు వేసినట్లు సమాచారం. కానీ ఈ బోర్లలో తగినంత నీరు రాని పరిస్థితి ఉంది. ఎకరానికి రూ.30నుండి 35వేల వరకు పెట్టుబడి పెట్టి సాగు చేస్తున్న రైతులకు పంటలు సరిగా పండక దిగుబడి కూడా అంతంత మాత్రంగా వస్తుంది. ప్రభుత్వం వేసవిలో తాగునీటి సమస్య పరిష్కరించడం కోసం మంజూరు చేసిన నిధులతో అవసరమైన చోట బోర్లు వేయాలని, ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయాలని పలు ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

## మంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలన



**హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 13 ప్రభాతవార్త**

నేడు హుజూర్‌నగర్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా హుజూర్‌నగర్ పట్టణానికి విచ్చేయుచున్న రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రెవిన్యూ, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిల పర్యటన ఏర్పాట్లను స్థానిక నాయకులు పరిశీలించారు. పట్టణ పరిధిలోని మోడల్ కాలనీలో రూ.74.80 కోట్లతో 2160 సింగిల్ బెడ్‌రూం ఇండ్ల ఆధునీకరణ, పైలాన్ ఆవిష్కరణ ప్రారంభించే కార్యక్రమంలో భాగంగా రానున్న మంత్రుల ఏర్పాట్లను ఈ సందర్భంగా వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, సిఐ చరమందరాజు, ఎస్ఐ ముత్తయ్య, హౌసింగ్ అధికారులు, కౌన్సిలర్లు గుండా ఫణికుమారి, సతీష్, కుంట సైదులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే మందుల సామేల్

**తుంగతుర్తి, మార్చి 13 ప్రభాతవార్త:**



గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం మండలంలోని వెలుగుపల్లి వద్ద కాశీతండా పర్సపల్లి వరకు 6కోట్ల నిధులకు శంకుస్థాపన, తుంగతుర్తి మండల కేంద్రం నుండి రావులపల్లి వరకు 2020కోట్ల పనులకు శంకుస్థాప, నూతన భవనంలో సహకార సొసైటీని ప్రారంభించి, సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కళాశాలలో 12లక్షల వ్యయంతో నూతన ల్యాబ్ మెటీరియల్స్ కోసం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణంతోనే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడం గర్వించదగ్గ విషయమని అన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గానికి 3500డబుల్‌బెడ్ రూం ఇల్లు ఒక్కొక్కరికి 5లక్షల రూపాయల చొప్పున రాజకీయాలతీతంగా నిరుపేదలను గుర్తిం ఇందిరమ ఇండ్లు పథకాన్ని మంజూరు చేయనున్నట్లు తెలిపారు. గత 30 సంవత్సరాలుగా తుంగతుర్తిలో ఏ ఎమ్మెల్యే గురుకులాలకు రోడ్లు వేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు తన దృష్టికి రాగా తక్షణమే పది లక్షల వ్యయంతో నూతన సీసీ రోడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేసి రానున్న ఎంపీ ఎన్నికల్లో పూర్తిస్థాయిలో మెజార్టీ సాధించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బి జిల్లా అధికారి పద్మావతి, యుగంధర్‌రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్, మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధకిషన్‌రావు, జిల్లా నాయకులు గుడిపాటి నరసయ్య, దొంగరి గోవర్ధన్, ఓరుగంటి సత్యనారాయణ, పెండెం రామ్మూర్తి, దీప్లా నాయక్, గంగరాజు యాదవ్, రాంబాబుయాదవ్, జిల్లా ఉపాధ్యాక్షులు మనోహర్‌రావు పాల్గొన్నారు.

# నేడు బెట్టెతండ ఎత్తిపోతల పథకంకు శంకుస్థాపన

**ప్రారంభించనున్న గడ్డం ప్రసాద్, మంత్రులు ఉత్తమ్, పొంగులేటి**


**హెలిపాడ్ స్థలాన్ని పరిశీలించిన ఆర్డీవో శ్రీనివాస్**



**పాలకవీడు మార్చి 13 ప్రభాతవార్త :** రూ.33.83 కోట్లతో నిర్మించనున్న పాలకవీడు మండలం బెట్టెతండ ఎత్తిపోతల పథకంకు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు ఈనెల 14న హాజరుకానున్నారు. సాయంత్రం 4గం.లకు శంకుస్థాపన అనంతరం జరిగే బహిరంగ సభ విజయవంతం కొరకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బుధవారం బెట్టెతండాలో నిర్మించనున్న ఎత్తిపోతల స్థలంతోపాటు హెలిపాడ్, బహిరంగ సభాస్థలిని హుజూర్‌నగర్ ఆర్డీవో వి.శ్రీనివాసులు, పాలకవీడు తహసిల్దార్ శ్రీదేవి, ఎంపిడివో లక్ష్మి, ఎంపిపి భూక్య గోపాల్, జడ్‌పిటిసి మాలోతు బుజ్జి మోతీలాల్‌నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్.వి.సుబ్బారావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మోతీలాల్‌నాయక్‌లు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# నియోజకవర్గాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దుతా

**-ప్రభుత్వ విఫ్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



**గుండాల ప్రభాతవార్త:** సాగు, తాగునీటి వనరులను రప్పించి ఆలేరు నియోజకవర్గాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దుతానని ప్రభుత్వ విఫ్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని బండ కొత్తపల్లి, వస్తా కొండూరు, పెద్దపడిశాల, వంగాల, నూనెగూడెం, అంబాల, మురిపడగ, వెల్మజాల తదితర గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. పార్టీల తారతమ్యం లేకుండా అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. బండ కొత్తపెల్లి గ్రామాన్ని దత్తత తీసుకొని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని, అందుకు అవసరమైన నిధులను ఈరోజే మంజూరు చేస్తున్నట్లు ప్రకటించడంతో గ్రామస్తుల నుండి హర్షాధికేతనాలు వ్యక్తమయ్యాయి. నియోజకవర్గంలోనే అత్యధిక ఇండ్లను బండ కొత్తపల్లి గ్రామానికి మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. జామ చెట్ల బావి క్రాస్ రోడ్ నుంచి వయా తుర్కలషాపురం మీదుగా దేవరుప్పుల క్రాస్ రోడ్ వరకు, గుండాల నుంచి వయా గంగాపురం మీదుగా జనగామ క్రాస్ రోడ్ వరకు వెళ్లే బీట్ రోడ్లను పంచాయతీ శాఖ నుంచి ఆర్ అండ్ బీ శాఖలోకి విలీనం చేసేలా ప్రతిపాదనలు తీసుకోవడం జరిగిందని, త్వరలోనే వాటి సమస్యను పరిష్కరించి శాశ్వత రోడ్లను నిర్మించేందుకు కృషి చేస్తానన్నారు. నవాబ్ పేట రిజర్వాయర్ నుంచి గుండాల మండలానికి సాగునీటి వనరులను త్వరలో విడుదల చేయించి రైతుల సమస్యను పరిష్కరించేందుకు చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్, డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, ఎండిఓ వై.రాధికతో పాటు ప్రత్యేక అధికారులు, పిఎసిఎస్ చైర్మన్ లింగాల బిక్షం, వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు ద్యాప కృష్ణా రెడ్డి, నూనెమంతల వెంకటేశ్వర్లు, రావుల హరితాదేవి, బ్లాక్ కాంగ్రెసన అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు ఏలూరు రాంరెడ్డి, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుమ్మరి కుంట రాజారత్నం తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ మహిళా కార్మికుల సమస్యలన్నింటిని పరిష్కరిస్తాం

-మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**నల్లగొండ అర్బన్, మార్చి 13, ప్రభాతవార్త:** మున్సిపల్ మహిళా కార్మికుల సమస్యలన్నిటిని సానుకూలంగా పరిష్కరిస్తామని రాష్ట్ర రోడ్డు భవనాలు సినీ ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ మహిళా కార్మికులు, మెప్మా ఆర్‌పిలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఏప్రిల్ 1 నుండి ప్రావిడెంట్ ఫండ్ అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వపరంగా మహిళా కార్మికుల సమస్యలన్నటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని, కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఆదుకుంటామనిన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత బుస్స ప్రయాణంతో పాటు, ఎప్పీజీ గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు. ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల రూపాయల వరకు పరిమితిని పెంచడం జరిగిందని, ఇల్లు లేని నిరుపేదలకు సొంత స్థలం ఉంటే 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నామని, నల్లగొండ నియోజకవర్గంలో పదివేల ఇండ్లు నిర్మిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. నల్లగొండ పట్టణంలోని 15 కాలనీలకు నీటి సరఫరా జరిగే విధంగా 2 కోట్ల రూపాయలతో పెద్ద పెద్ద ట్యాంకులను నిర్మింస్తున్నామని, 6 నెలల్లో వీటిని పూర్తి చేస్తామని నల్లగొండ పట్టణంలోని ప్రతి గల్లీలో సిమెంట్ రోడ్లను నిర్మించునున్నట్లు పేర్కొన్నారు. మహిళలలో ఉన్న నైపుణ్యాలను బయటకు తీసేందుకు నల్లగొండలో 20 కోట్ల రూపాయలతో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. 120 మంది



మహిళలకు ఉచితంగా తాను కుట్టుమిషన్లు ఇచ్చి నెలకు 200 లేదా 300 మందికి టైలరింగ్‌లో శిక్షణ ఇచ్చి నల్లగొండ పట్టణంలో మొత్తం 5000 మందికి కుట్టు మిషన్లు ఇచ్చి ఆర్థికంగా బాగుపడేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన మాట్లాడుతూ మహిళా కార్మికులు కనిపించకుండా శ్రమ చేసే వారిని, మహిళా దినోత్సవం సందర్భంగా వారిని గుర్తించి సమ్మేళనం ఏర్పాటు చేయడం సంతోషమని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, డిఆర్‌ఓ డి రాజ్యలక్ష్మి, నల్లగొండ ఆర్డీవో రవికుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మహిళా కార్మికులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

# గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

**తుర్కపల్లి ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలంలోని వేల్పుపల్లి నుండి జంగారెడ్డి కుంట వరకు రోడ్డు, జంగారెడ్డి కుంట నుండి గుర్జవాణికుంటా వరకు బీటీ రోడ్డు పనులకు, చిన్న లక్ష్మాపూర్ పరిధి పొట్టిమర్రి తాండ నుండి నాగాయపల్లి గ్రామం వరకు బీటీ రోడ్డు పనులకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శంకుస్థాపన చేశారు. అనంతరం పెద్దతండా, పిర్యాతాండలో సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని మారుమూల గ్రామాలు, తాండలు అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తారని తెలిపారు. ఎండకాలం నీటి ఎద్దడి ఉండవద్దని ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించిందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడిన 24 గంటల్లోనే 6 గ్యారంటీలోనే రెండు గ్యారెంటీలు అమలు చేశామని అన్నారు. గృహలక్ష్మి పథకంలో భాగంగా 200 యూనిట్ల వరకు విద్యుత్‌పై జీరో బిల్లు ఇస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎల్లవేళలా కృషి చేస్తుందని తెలిపారు. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి అన్ని కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్పొరేషన్ వల్ల విద్యార్థులకు విద్య పట్ల, ఉద్యోగలా పట్ల, లోన్లు, ఇతర సౌకర్యాలు రావడానికి తోర్పడుతుందని ఇలాంటి మంచి ఆలోచన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా మహిళల పట్ల కూడా ప్రభుత్వం ఆలోచించి మొదటి పథకాలు వారికే ఏర్పాటు



చేశారన్నారు. పెరేడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించి మహిళకు, మహిళ సంఘం ద్వారా బిజినెస్ కోసం, కోటి రూపాయల వరకు వడ్డీలేని రుణాలు అందజేయడం సంతోషకారమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, గ్రామ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ జనార్ధన్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరుప్పుల ఐలయ్య, గుడిపాటి అమరసింహారెడ్డి, ధూప్ సింగ్ నాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేవా కేంద్రాల వద్ద అవగాహన కల్పించాలి

**నల్లగొండ, మార్చి 13, ప్రభాతవార్త ప్రతినిధి:** మహాలక్ష్మి పథకం కింద సబ్సిడీపై ఎల్పిజి గ్యాస్ పొందేందుకు ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను అదిగమించేందుకు ప్రజా పాలన సేవా కేంద్రాల వద్ద వినియోగదారులకు అవగాహన కల్పించేలా బ్యానర్లు ఏర్పాటు చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ఆదేశించారు. బుధవారం ఆయన తన చాంబర్‌లో మహాలక్ష్మి పథకం కింద సబ్సిడిపై పొందే వినియోగదారులకు ఏర్పడుతున్న సాంకేతిక ఇబ్బందులను పరిష్కరించే విషయమై పౌరసరఫరాల అధికారులు, గ్యాస్ ఏజెన్సీ డీలర్లు, సేల్స్ మెన్లతో సమావేశం నిర్వహించారు. వినియోగదారులు వారి పూర్తి వివరాలను అప్డేట్ చేసుకోవలసి ఉండగా, డేటా మ్యాచ్ కాకపోవడం, ఆధార్ కార్డు అప్డేట్ కాకపోవడం, ఈకేవైసి బ్యాంక్ అకౌంట్‌కు అనుసంధానం చేయకపోవడం వంటి కారణాలవల్ల డేటా ఆప్‌డేట్ చేయలేకపోతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అందువల్ల ఈ విషయంలో లబ్ధిదారులకు పూర్తిగా ఈ అంశాలపై అవగాహన కలిగే విధంగా అన్ని ప్రజాపాలన సేవా కేంద్రాల వద్ద వారికి అర్థమయ్యే విధంగా బ్యానర్లు ఏర్పాటు చేయాలని ఎల్పిజి గ్యాస్ డీలర్లకు సూచించారు. ఎల్పిజి గ్యాస్ డెలివరీ సమయంలో డెలివరీ బాయ్స్ సిలిండర్‌పై ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, ఈ విషయంపై సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దృష్టి సారించాలని,



ఎల్పిజి గ్యాస్ డీలర్లు సైతం ఎల్పిజి గ్యాస్ డెలివరీ బాయ్స్‌కు ఎక్కువ డబ్బులు వసూలు చేయవద్దని చెప్పాలని ఆదేశించారు. రంజాన్ సందర్భంగా గ్యాస్ డీలర్లు స్టాక్‌ను సిద్ధంగా ఉంచుకోవాలని అవసరమైతే సెలవు రోజులల్లో సైతం గ్యాస్ సరఫరా చేయాలని సూచించారు. జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ నాగేశ్వరరావు మరియు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## సూర్యాపేట వార్త

# ఉద్యోగులు ఐక్యతతో పనిచేయాలి



జిల్లాకు అవార్డులు రావడంతో ఉద్యోగుల పాత్ర కీలకం

టీఎన్‌జీఓస్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

**ప్రభాతవార్త సూర్యాపేట:** ఉద్యోగులు ఐక్యతగా పనిచేస్తూ విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ మెరుగైన సేవలందిస్తున్నారని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని టీఎన్‌జీఓస్ డైరీ, క్యాలెండర్‌లను అదనపు కలెక్టర్ రెవెన్యూ లతతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఉద్యోగుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ విధులలో మెరుగైన సేవలందిస్తున్నారని అన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో తమ వంతు కృషి చేస్తానని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు. జిల్లాకు అవార్డులు అందుతున్న తరుణంలో ఉద్యోగుల పాత్ర ఎంతోఉందని ఈ సందర్భంగా అభినందిస్తూ, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీఓస్ జిల్లా అధ్యక్షులు ఎస్‌కె.జానిమియా, కార్యదర్శి దున్న శ్యామ్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రుల పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే



హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 13 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని రామస్వామి గుట్ట దగ్గర సాయంత్రం 4గంటలకు మోడల్ హౌసింగ్ కాలనీ పునరుద్దరణ, అభివృద్ధి పనుల శంకుస్థాపన పైలాన్ ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేస్తున్న పౌరసరపరాలు, నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రెవిన్యూ, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిల పర్యటన ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో ఆయన ముచ్చటించారు. మంత్రుల పర్యటనకు పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సౌత్ సెంట్రల్ రైల్వే జోన్ మెంబర్ యరగాని నాగన్నగౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గెల్లి రవి, మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, కౌన్సిలర్ రాజు, ఐఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుక్కడపు మహేష్, నాయకులు ఎడ్ల విజయ్, చింతకాయల రాము,సలిగంటి జానయ్య, చింతకాయల గోపి, ఏసు, కేశరాజు గోపి, బైరు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అభయంజనేయస్వామి అలయ నిర్మాణ పనులు ప్రారంభం

## మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ భార్గవ్-నాగలక్ష్మి ప్రత్యేక పూజలు

మిర్యాలగూడ,మార్చి 13 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని రామచంద్రగూడెం వైజంక్షన్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న 54 అడుగుల శ్రీఅభయంజనేయస్వామి దేవాలయం 2వ స్లాబ్ నిర్మాణ పనులకు మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్-నాగలక్ష్మి దంపతులు బుధవారం పూజా కార్యక్రమాలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నార్కట్‌పల్లి-అద్దంకి రవాహరి వెంట భారీ అంజనేయస్వామి విగ్రహం నిర్మించడం ప్రజల్లో భక్తిభావం పెంపొందించడం లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), సంతోష్‌రెడ్డి, సిహెచ్ శ్రీనివాస్, వనం



మదన్‌మోహన్, కౌన్సిలర్ ఉదయ్‌భాస్కర్‌గౌడ్, సైదిరెడ్డి, ఉబ్బపల్లి మధు, గోవింద్‌రెడ్డి, పత్తిపాటి నవాబ్, అమృతం సత్యం, రేపాల అంతయ్య, కునాల గోపాలకృష్ణ, రాయపూడి భవాని, అల్లాని రమేష్, అశోక్, గుండా నాగరాజు, బంటు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు పట్ల పలువురి హర్షం

మిర్యాలగూడ, మార్చి 13 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో అర్యవైశ్యుల సామాజిక అభివృద్ధి కొరకు నూతనంగా ఏర్పాటు చేసిన అర్యవైశ్యుల కార్పొరేషన్ పట్ల పట్టణంలోని పలువురు అర్యవైశ్య సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, ఎంసి మాజీ డైరెక్టర్ గందె రాము, సంఘం నాయకులు వరుణ్, గుడిపాటి పాండురంగయ్య, నవీన్‌ల అధ్వర్యంలో బుధవారం ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అర్యవైశ్యులను ఓటు బ్యాంకుగా మాత్రమే చూడకుండా వారి అర్థిక సామాజిక ఎదుగుదలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నడానికి కార్పొరేషన్ ఏర్పాటు నిదర్శనమన్నారు. ఈ సం దర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండా నాగరాజు, అర్జున్, తెడ్ల కిరణ్, రాయపూడి భవాని, పద్మ, చీదెళ్ల వెంకటేశ్వర్లు చల్లా నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఉమ్మడి జిల్లాల గ్రామీణస్థాయి కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ, మార్చి 13 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామంలో ఈనెల 15,16,17 తేదీల్లో ఉమ్మడి జిల్లాల గ్రామీణకబడ్డీ క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఫ్రెండ్స్ యూత్ క్రీడల నిర్వాహకులు బొంగర్ల నాగరాజు, బొంగర్ల కిరణ్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రథమ-25వేలు, ద్వితీయ-20వేలు, తృతీయ-17వేలు, చతర్థుత-15వేల పాటు మరో నాల్గు నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథులుగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్), టిపిసిసి ప్రధానకార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి, డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్‌లు హాజరుకానున్నట్లు తెలిపారు. అసక్తి గల క్రీడాకారులు తమ జట్లను నమోదు చేసుకునేందుకు సెల్: 9100 892058ను సంప్రదించాలన్నారు.

## రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ సిఐ నాగార్జున

మిర్యాలగూడ, మార్చి 13 ప్రభాతవార్త



పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా మిర్యాలగూడ టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లను బుధవారం మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు ఎదుట హాజపర్చారు. ముందుగా టూటౌన్ సిఐ నాగార్జున రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే పిడియాక్ట్ నమోదు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరిపై పోలీస్ నిఘా ఉంటుందన్నారు.

## దేవాలయం హుండి దొంగతనం

మిర్యాలగూడ, మార్చి 13 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం లావుడితండా గ్రామంలో బుధవారం లింగబసవేశ్వరస్వామి దేవాలయంలో హుండితో పాటు సిసిటివి కెమెరా(డిబిఅర్) చోరికి గురైంది. హుండి ఎత్తుకెళ్లిన దొంగలు తాళం పగులకొట్టి అందులోని నగదు ఎత్తుకెళ్లారు. ఈ విషయం గుర్తించిన అలయ కమిటి ప్రతినిధులు చం దు, శ్రీహరిలు మిర్యాలగూడ రూ రల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా నల్లగొండ నుండి డాగ్‌స్క్వాడ్ బృందం ఫింగర్ ప్రింట్ నిపుణులు వచ్చి వేలిముద్రలు సేకరించగా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## మిర్యాలగూడ అర్డీఓగా శ్రీనివాస్‌రావు

మిర్యాలగూడ, మార్చి 13 ప్రభాతవార్త

మిర్యాలగూడ రెవిన్యూ డివిజనల్ అధికారి(అర్డీఓ)గా జె.శ్రీనివాస్‌రావు నియమితులయ్యారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా జరిగిన బదిలీలో భాగంగా డిసెంబర్ 2022 నుండి ఇప్పటి వరకు ఇక్కడ అర్డీఓగా పనిచేస్తున్న బి.చెన్నయ్య జగిత్యాల స్పెషల్ డిప్యూటి కలెక్టర్‌గా, అక్కడ డిప్యూటి స్పెషల్ కలెక్టర్‌గా పనిచేస్తున్న జి.శ్రీనివాస్‌రావు బదిలీపై మిర్యాలగూడ అర్డీఓగా వస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ఘనంగా మొల్లమాంబ జయంతి

నేరేడుచర్లటౌన్ మార్చి 13 ప్రభాతవార్త

రామాయణ కావ్య రచయిత మొల్లమాంబ 584వ జయంతిని నేరేడుచర్లలో శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించి కేక్ కట్‌చేసి నిరుపేదలకు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శాలివాహన సభ్యులు సిరికొండ ప్రేమ్‌కుమార్, సుధాకర్, మహేష్, శ్రీను, రామకృష్ణ, సత్యనారాయణ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.






## విద్యార్థులు వత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి

త్రిపురారం,13మార్చి,ప్రభాతవార్త:



పదవతరగతి విద్యార్థులు ఈ నెల 18 నుండి జరుగనున్న వార్షిక పరీక్షల్లో ఎలాంటి ఒత్తిడి, ఆంధోళకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెన్నాయిపాలెంలో ధర్మరక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పెన్నులు,ప్యాడ్‌లు పంపిణి సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ నవీన్‌కుమార్‌తో కలిసి మాట్లాడుతూ విద్యార్థులు తాము విద్యాసంవత్సరం మొత్తం చదివిన అన్ని సబ్జెక్టుల్లోని అన్ని అంశాలను పరీక్షల రూపంలో రాజి మంచి ఫలితాలను సాధించి తల్లిదండ్రులకు,ఉపాద్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సలహాదారులు ,టిపియుఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొండ లింగయ్య,ప్రధాన కార్యదర్శి సిద్ధాంతి కృష్ణ,సభ్యులు కొంచెం వెంకటేశ్వర్లు,తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి..ఉన్నతస్థాయికి ఎదగాలి

### మిర్యాలగూడ వన్‌టౌన్ ఎస్ఐ శ్రీనునాయక్

మిర్యాలగూడ,మార్చి 13 ప్రభాతవార్త



విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని మిర్యాలగూడ వన్‌టౌన్ ఎస్ఐ శ్రీనునాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని బంగారుగడ్డ ప్రభుత్వ పాఠశాలలో డాక్టర్ ఎ.శరత్‌ఐఎఎస్, బ్రదర్స్ జనయేత్రిఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మునీర్ అహ్మద్‌షరీఫ్ అధ్వర్యంలో పరీక్ష ఫ్యాడ్స్, పెన్నులు, ఐస్‌మ్యాట్‌లు ఎస్ఐ శ్రీనునాయక్ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు రాసే సమయంలో ఎలాంటి అందోళన చెందకుండా నిర్భయంగా పరీక్షలు రాయాలని, పరీక్ష సెంటర్‌కు అర్ధగంట ముందే చేరుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఫర్జానామోయిస్, ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, ఉపాధ్యాయురాలు వీరరాఘవులు, ఇందుమని, ఎల్లమ్మ,రజని, సుకుమారి, విజయలక్ష్మి, షమీంఅక్తర్, వెంకటయ్య, కేరళిస్కూల్ కరస్పాండెంట్ అహ్మద్, అమీర్‌అలీ, పొగుల సందీప్, యాదగిరి, సాయిషాహీర్ పాల్గొన్నారు.

## మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐగా నరేష్

మిర్యాలగూడ, మార్చి 13 ప్రభాతవార్త

మిర్యాలగూడ గ్రామీణ సబ్ ఇన్స్‌పెక్టర్‌గా కే.నరేష్ బదిలీపై రానున్నారు. ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వహించిన భూపతి సతీష్‌వర్మ నల్లగొండ విఅర్‌కు వెళ్లగా అయన స్థానంలో మాడ్గులపల్లి ఎస్ఐగా పనిచేస్తున్న నరేష్ బదిలీపై రానున్నారు.



# కల్లు గీత కార్మికులకు నూతన సభ్యత్వ గుర్తింపు కార్డులు

## జిల్లా కార్యదర్శి అంజిబాబు

ఆత్మకూరు(ఎస్),13మార్చి,ప్రభాతవార్త:

మండలంలోని నెమ్మికల్ గ్రామంలో నూతనంగా కల్లుగీత కార్మిక సహకార సంఘంలో 43మందికి బుధవారం నూతన సభ్యత గుర్తింపు కార్డులు కల్లుగీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు చేతులమీదుగా పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గుర్తింపు కార్డులు గీత కార్మికులకు ఎంతో ఉపయోగపడుతుందని, ప్రమాద ఎక్స్‌గ్రేషియా తాడి కార్పోరేషన్ ద్వారా ఆర్థిక సహాయం కుటుంబానికి అందజేయబడుతుందిని తెలిపారు. అదేవిదంగా 50సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికుడికి పెన్సన్ వర్తిస్తుందని ప్రతి గీక కార్మికుడు సభ్యత్వం తీసుకోవాలన్నారు. ప్రభుత్వం గీత కార్మికులకు 5 ఎకరాల భూమి, గీతన్నబంధు ప్రకటించి 10లక్షల చొప్పున ఇవ్వాలని, గీత కార్మికులకు ఉచితంగా బైక్, గత రెండు సంవత్సరాలుగా ధరఖాస్తు చేసుకున్నవారికి వెంటనే పెన్సన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలో కమ్యూనిటీ భవనం, అర్హులైనవారకి సభ్యత్వ గుర్తింపు కార్డులు కొత్త జిల్లాల పేరుతో ఇవ్వాలని అన్నారు. తాటి ,ఈత చెట్లు నరికినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అందుకు కొత్త చట్టం తీసుకురావాలని అన్నారు. గ్రామీణ



ప్రాంతంలో బెల్టుషాపులను తక్షణమే తొలగించాలని, మద్య నిషేధం దశలవారిగా అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. వారానికి రెండు రోజులు లిక్కర్ డ్రైవ్‌గా ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఉయ్యాల నాగేష్, సొసైటీ అధ్యక్షులు చెవుగాని మల్లయ్య, సంఘం నాయకులు మడ్డి రాములు, బుడిగ సత్తయ్య, బుడిగ సైదులు, మడ్డి మహేష్, కొండ మల్లయ్య, కొండ గణేష్, వెలుగురి నరేష్, కొండ కాశయ్య, కాట్ల వెంకన్న, మడ్డి నాగరాజు, మడ్డి గణేష్, జెర్రిపోతుల నాగరాజు, కొల్లు మహేష్, నారగాని మహేందర్, చవుగాని మధు, తదితరులు పాల్గొన్నారు.

# పూడిక మట్టి తొలగించిన మున్సిపల్ సిబ్బంది

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 13 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని 5వ వార్డ్‌లో సుందరయ్యనగర్‌లో డ్రైనేజీ బాగుచేసి పూడిక మట్టి తీసి తొలగించకుండా ఉంచిన విషయమై ఈనెల 8న వార్త దినపత్రికలో వచ్చిన పూడిక తీశారు.. తొలగించడం మరిచారు .. అనే వార్తకు స్పందించిన మున్సిపల్ సిబ్బంది గురువారం పూడిక మట్టిని డ్రైనేజీ పక్కనుంచి తొలగించి శుభ్రం చేశారు. వార్త కథనం




వల్ల వార్డులో సమస్య పరిష్కారం కావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# మేళ్లచెరువు దేవాలయమునకు రూ.38లక్షల 89వేల 889లు రాబడి

మేళ్లచెరువు మార్చి 13 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో బుధవారం కానుకల హుండీల లెక్కింపు జరిగింది. ఈ సందర్భంగా దేవాలయకార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి మాట్లాడుతూ మహా శివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవ తిరునాళ్ల జాతర సందర్భంగా దేవాలయమునకు రూ.38లక్షల 89 వేల 889లు రాబడి వచ్చిందని తెలిపారు. కానుకలు, హుండీల ద్వారా రూ.10లక్షల 48వేల 12లు, దుకాణములు, తైబజార్ ద్వారా, దర్శనములద్వారా, కొబ్బ రికాయల పాటద్వారా, లడ్డు ప్రసాదంపాటద్వారా రూ.28లక్షల 41 వేయి 877లు మొత్తం కలిపి దేవాలయమునకు రూ.38లక్షల 89వేల 889లు రాబడి వచ్చి నట్లుగా వివరించారు. ఈ కానుకల హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్ రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, ఓరుగంటి



నర్సింహారావు, మారం అమరప్రసాదరావు, సత్యనారాయణ, గుండా జగన్‌మోహన్‌రావు, కటకం కేశవరావు, వం గవీటి సాయిబాబా, కమతం శ్రీనివాసరావు, పద్మ, గణేష్, గోవిందరెడ్డి సత్యనారాయణరెడ్డి, నాగిరెడ్డి, వెంకటేశ్వరరావు, శంబయ్య, వెంకటేశ్వర్లు, చినబాబు, చంద ర్‌రావు శంకర్‌తోపాటు అధికారులు, ప్రజా ప్రతినిధులు, ధర్మకర్తలు, జాతర కమిటీల సభ్యులు, గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# యాదవ కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షించ దగ్గ విషయం

ఆలేరు, ప్రభాతవార్త:

యాదవ కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని ఆలేరు కాంగ్రెస్ మాజీ పట్టణ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కుళ్ళ నర్సింహులు అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో స్థానిక బస్ స్టేషన్ ఆవరణంలో యాదవ కురుమ సంఘం కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం యాదవ కురుములను నమ్మించి మోసం చేసి ఏనాడు కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన మూడు నెలల్లోనే కార్పొరేషన్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించడం సంతోషించే విషయమని అన్నారు. ఎన్నికల హామీలలో ఆరు గ్యారంటీలు చెప్పిన విధంగా అమలు చేసి సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రలో నిలుస్తుందని తెలియజేశారు. రానున్న రోజుల్లో యాదవ కురుమ సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ వెంటే ఉండి భారీ మెజార్టితో



అభ్యర్థులను గెలుచుకోవడానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పిక్క శ్రీనివాస్, రాష్ట్ర ఓబీసీ మెంబర్ ఎగ్గిడి శ్రీశైలం, యాదగిరి, జూకంటి రమేష్, జెట్టా సిద్ధులు, ఎగ్గిడి సాగర్, మల్లేష్, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం అధ్యక్షులు పెరపు రాములు, గాజుల వెంకటేష్, దశరథ, కుళ్ళ సిద్ధులు, వట్టిపల్లి లక్ష్మణ్, ఎగ్గిడి అబ్బసాయిలు, రాజు, జుకంటి సంపత్, బండ పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మాజీ సర్పంచ్

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల కేంద్రంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ ఐలయ్య నిధులతో సీసీ రోడ్డు పనులను బుధవారం మాజీ సర్పంచ్ సోమల్ల వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సోమల్ల వెంకటేష్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో పాముల రాజు గౌడ్, జీవిలిక పల్లి శ్రీనివాస్, పర్వతాలు, గణేష్, బోరెడ్డి సంతోష్ రెడ్డి, కురేళ్ళ శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా ద్వితీయ బొడ్రాయి ముత్యాలమ్మ వార్షికోత్సవం

నూతనకల్,13మార్చి,ప్రభాతవార్త:



మండల పరిధిలోని మిరియాల గ్రామంలో బుధవారం ద్వితీయ బొడ్రాయి ముత్యాలమ్మ తల్లివార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు జల బిందెలతో పాటు బోనాలను దేవతలకు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి జక్కి పరమేష్, మాజి సర్పంచ్ కనకటి సునీత వెంకన్న, మన్యం రమేష్, శ్రావణి, నరేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

# అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

## ఎస్ఐ సైదులు

నూతనకల్,13మార్చి,ప్రభాతవార్త:



ఎవరైనా అక్రమంగా ఇ సుక తరలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్ఐ జూకూరి సైదులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో పాల్గొనివరాత్రి సమ యాలలో అనుమతులు లే కుండా ఎవరైనా ట్రాక్టర్‌ల ద్వారా ఇసుక రవాణా చేస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుని ట్రాక్టర్లను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ వెంక ట్‌రెడ్డి, మల్లయ్య, విజయ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# గాయాలపాలైన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

పెన్‌పహాడ్,13మార్చి,ప్రభాతవార్త:



మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామ శివారులో ప్రధాన రహదారిపై చింతచెట్టు వద్ద ఆగిఉన్న ట్రాక్టర్ ట్రాలీని ద్విచక్రవాహనంపై వస్తూ వెనుకనుండి ఢీకొట్టి తీవ్ర గాయాలైన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. ఏఎస్ఐ వెంకటరత్నం తెలిపిన వివరాల ప్రకారం నేరేడుచర్ల మండలం మేడారం గ్రామానికి చెందిన మామిడి నాగయ్య(43) అదే గ్రామానికి చెందిన కోల హుస్సేన్ సూర్యాపేటలో సుతారి పని ముగించుకుని ద్విచక్రవాహనంపై వస్తున్న క్రమంలో ధూపహాడ్ ప్రధాన రహదారిపై ఎటువంటి హెచ్చరికలు లేకుండా ఉంచిన ధరావత్ జాన్ ట్రాక్టర్ ట్రాలీని ఎదురుగా వస్తున్న వాహనాన్ని వెలుతురులో గుర్తించకపోడంతో వెనుకవైపునుండి ఢీ కొట్టారు. తీవ్ర గాయాలు కాగా 108 ద్వారా సూర్యాపేట ఏరియా హాస్పిటల్‌కు తరలించగా, నాగయ్య చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని భార్య సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు రూ.5 లక్షలు ఇవ్వాలి

ఆలేరు, ప్రభాతవార్త:

అర్హులైన పేద కుటుంబాల అందరికీ ఇందిరమ్మ ఇల్లు రూ.5లక్షలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెత్త వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక భారతీయ కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో ముఖ్య పట్టణ కమిటీ సమావేశం అధ్యక్షులు మాతృజ్ఞానం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంకు హాజరై, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన పేదలకు 200 యూనిట్లు కరెంటుని రేషన్ కార్డు లేనందున ఆఫీసుల చుట్టూ తిరిగి ఇబ్బందులు పడుతున్నారని, అదేవిధంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలు అమలు పరచాలన్ని అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు, రూ.5లక్షలు, ఇవ్వ మహిళలకు రూ.2500, 25 యూనిట్లు కరెంటు, రూ.500 గ్యాస్‌ను, పేదలకు ప్రభుత్వ భూములలో ఇంటి పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని, ఈ ఎండాకాలంలో తాగునీరు సాగునీరుకు అందుబాటులో ఉండాలని అధికారులు అప్రమత్తం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జంగ సరళ తుమ్మ నాగమణి, జాంగిర్, బి.శివరాత్రి, వెంకటేష్, గుండ్ల మల్లేశం, లక్ష్మి, విజయ, యాదపాక లక్ష్మి, యాదమ్మ, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.




# యాదాద్రి భువనగిరి వార్త

యాదగిరిగుట్ట, భువనగిరి, బీబీనగర్, ఆలేరు, రాజపేట, వలిగొండ, తుర్కపల్లి, గుండాల, మెత్కేర్, రామన్నపేట

## మొదలైన సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నూతన ఆలయ పూర్ణ ప్రతిష్ట ఉత్సవాలు

### -ట్రస్ట్ సభ్యులను సత్కరించిన శ్రీ రామకృష్ణ సాయి మందిరం అర్యచక స్వాములు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం రేణిగుంట రెవెన్యూ పరిధిలో సర్వో బిడ్డ బుధవారం సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నూతన ఆలయ పూర్ణ ప్రతిష్ట ఉత్సవాలు శాస్త్రోక్తంగా సాంప్రదాయ బద్ధంగా ఘనంగా మొదలయ్యాయి. ట్రస్ట్ సభ్యులు పూజల్లో పాల్గొనగా వైఖాన సాగమ శాస్త్ర ప్రకారం కార్యక్రమాలు కొనసాగాయి. కాకినాడ మారుతి సంస్థ వారి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామివారి ఆలయ పీఠాధిపతి బిక్కవోలు కేశవాచార్య ఆధ్వర్యంలో గౌతం కృష్ణ పంతులు పర్యవేక్షణలో కొనసాగాయి. ఉదయం సంకల్పం, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, రిత్విగ్వరుణులు, గురుపూజ, దీక్షా ధారణ, యజ్ఞ నిర్విఘ్న సర్వ దేవతా ప్రార్థన, చతుర్వేద స్వస్తి, తీర్ధ ప్రసాద వితరణ, సాయంకాలం సంకల్పం విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, యాగ మందిర పూజ, యాగశాల ప్రవేశం, వాస్తు పూజ, అగ్ని మధనం, నవగ్రహ ఆరాధన, ప్రధాన కలశ స్థాపన, అగ్ని ప్రతిష్టాపనలు, ప్రధాన హోమములు, దిగ్దేవతా బలి ప్రధానం, ఆశీర్వచనము, తీర్ధ ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ సభ్యులు కుంభాల శోభారాణి ఎల్లారెడ్డి, కూర కళ్యాణి బద్రీనాథ్, వట్టం మంజుల రాఘవేంద్ర, సమ్మెట వెంకట రాజేశ్వరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. గురువారం యథావిధి పూజా కార్యక్రమాలతోపాటు త్రిషోదశ లక్ష్మ ఆరాధన కార్యక్రమాలు జరుగుతాయని నిర్వాహకులు చెప్పారు. ఈ సందర్భంగా ఆలయాన్ని ప్రాంగణాన్ని విద్యుత్తు దీపాలు పూలమాలలు పచ్చని తోరణాలతో అలంకరించారు. వేలాదిమంది భక్తులు ఈ కార్యక్రమంలో హాజరయ్యారు. అంతకుముందు రోజు రాజాపేట రేణిగుంట గ్రామాలలోని పలు ఆలయాలలో ట్రస్ట్ సభ్యులు అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. రాజాపేటలోని మహిమగల అతి పురాతన ఒరినల్ కోరికలు తీర్చే శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ప్రత్యేక పూజలు చేసిన ట్రస్ట్ సభ్యులకు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ మంత్రోచ్చారణలు చేస్తూ పూజలు చేస్తున్న ఐదు జంటల ట్రస్ట్ సభ్యులను సత్కరించి వేద ఆశీర్వచనం చేశారు.



## అణగారిన వర్గాలకు రుణాలు అందించాలి

గుండాల/భువనగిరి ప్రభాతవార్త:

సమాజంలోని అణగారిన వర్గాలకకు రుణసహాయం అందించడం కోసం దేశవ్యాప్త చొరవ చూపుతూ ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లీడ్ బ్యాంక్ వారిచే నిర్వహించబడింది. లీడ్ జిల్లా మేనేజర్ కె.శ్రీరామకృష్ణ, లీడ్ బ్యాంక్ మేనేజర్ కుమారి పావన్ కీర్తి దిడ్ల, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ నుండి ఆఫీసర్ అవిజిత్ శర్మ, స్త్రీ నిధి ఆర్ఎం రామకృష్ణ, ఎస్సీ కార్పొరేషన్ ఇడి శ్యామ్‌సుందర్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి యాదయ్య, వివిధ మండలాల మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్లు, స్త్రీనిధి లబ్ధిదారులు, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు. ప్రధాన్ మంత్రి సామాజిక్ ఉత్థాన్ రోజ్‌గార్ అధారిత్ జనకళ్యాణ్ జాతీయ పోర్టల్‌ను ప్రధాని మంత్రి బుధవారం ప్రారంభించి వెనుకబడిన వర్గాల నుండి లక్ష మంది పారిశ్రామికవేత్తలకు రుణ సహాయాన్ని ఆమోదించారు. ఈ సందర్భంగా షెడ్యూల్డ్ కులాలు, వెనుకబడిన తరగతులు, పారిశుధ్య కార్మికులతో సహా అట్టడుగు వర్గాలను లక్ష్యంగా చేసుకొని వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో ప్రధాన మంత్రి సంభాషించారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వ నిబద్ధతను ఎత్తిచూపుతూ ఆయన సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ పోర్టల్ అణగారిన వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వడమే లక్ష్యంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకోసిస్టమ్ కింద మురుగు, సెప్టిక్ ట్యాంక్ కార్మికులకు ఆయుష్మాన్ హెల్త్ కార్డులు, పిపిఈ కిట్‌లను కూడా ప్రధానమంత్రి పంపిణీ చేశారు. ఈ చొరవ సవాలుతో కూడిన పరిస్థితుల్లో పనిచేసే ఫ్రంట్‌లైన్ కార్మికుల ఆరోగ్యం, భద్రతను కాపాడే దిశగా మరో అడుగును సూచిస్తుంది అని ఆయన పేర్కొన్నారు. దేశంలోని అణగారిన వర్గాలకు చెందిన లక్షలాది మంది వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డిసిపికి వినతిపత్రం అందజేసిన ఎంఆర్పిఎస్ నాయకులు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించిన పూర్వ పరాల దర్యాప్తులు పరిశీలించి, వెంటనే పరిశీలించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా డీసీపీ ఎం.రాజేష్ చంద్రను కలిసి వినతిపత్రం అందేశారు. జిల్లాలోని అన్ని మండలాలలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను వెంటనే పరిష్కరించాలని, ఈ మధ్యకాలంలో అట్రాసిటీ కేసులకు సంబంధించి ఎఫ్ఐఆర్ నమోదు అయిన వెంటనే నిందితులని అరెస్టు చేయకుండా జాప్యం జరుగుతుందని అలా కాంకుడా వెంటనే నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించి, బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎమ్మార్పీఎస్ సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్, జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు కోళ్ల జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.



## చీడపీడల నివారణలో ట్రైక్రోగ్రామా

### -రైతులకు అవగాహన కార్యక్రమం

మోటకొండూరు ప్రభాతవార్త:

మోటకొండూరు మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర కళాశాల విద్యార్థినీలు వరి పంటల్లో పురుగుల నివారణకు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా జీవనియంత్రణ ప్రయోగశాలలో ఉత్పత్తి చేసే ట్రైకోగ్రామా కార్డులను విడుదల చేసి అనేక రకమైన పురుగులను సహజ సిద్ధంగానే నివరించవచ్చునని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్ధులు పుట్టపాక సౌమ్య, సభా బేగం, హుడా నిలోఫర్, షాలిని విశెట్టి, మద్దూరి హన్సిక రెడ్డి, రైతులు బొట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి మున్సిపాలిటీలో అత్యవసర సమావేశం

### -వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటాం

### -ఎజెండాలోని 41 అంశాలకు ఏకగ్రీవంగా ఆమోదం

### -మహిళా సిబ్బందికి సన్మానం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

భువనగిరి పురపాలక సంఘం కార్యాలయంలో బుధవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన వైస్ చైర్మన్ మాయ దశరథ, కమిషనర్ రామానుజన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఎజెండాలో పొందుపరిచిన 41 అంశాలను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ పోతశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పట్టణంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపడతామని అన్నారు. పలువురు వార్డు సభ్యులు సమావేశంలో వార్డుల సమస్యలపై సలహాలు, సూచనలు చేశారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళా సిబ్బందికి శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలపై అవగాహన సదస్సు

తుర్కపల్లి ప్రభాతవార్త:




తుర్కపల్లి మండలం తిరుమలపూర్ గ్రామంలో డిఆర్డిఓ ఆదేశాల ప్రకారం ఉపాధి హామీ పథకం పని ప్రదేశంఒల పనిచేసే కూలీలకు భారత ఎన్నికల కమీషన్ నిబంధనలపై అవగాహన సదస్సును ఏపీఓ నర్సయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయయన మాట్లాడుతూ.. భారతీ ఎన్నికల కమీషన్ నియమనిబంధన ప్రకారం కూలీలు పనిచేసి వేతనమును పొందలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈసీ యశోధ, పీఏ భాస్కర్ నాయక్, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, షీల్డ్ అసెస్టింటె షేక్ హుస్సేన్, కూలీలు పాల్గొన్నారు.

## నమిలలో మృతురాలి కుటుంబానికి ఫ్రెండ్స్ యూత్ సాయం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం నమిల గ్రామంలో ఊరటి మల్లమ్మ మరణించగా బుధవారం వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటు కుటుంబానికి ఫ్రెండ్స్ యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.3వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# మేళ్లచెరువు జాతర నిర్వాహకులను అభినందించిన ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్

- బహుమతులను అందజేసిన ఎమ్మెల్యే పద్మావతి
- బహుమతులుగా రెండు ట్రాక్టర్లను పొందిన కడప ఎద్దులు, హైద్రాబాద్ ఎద్దులు

మేళ్లచెరువు మార్చి 13 ప్రభాతవార్త





స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభు లింగేశ్వం స్వామివారి ఆలయంలో మంగళవారం రాత్రి 10గం.లనుంచి రెండు గంటలపాటు జరిగిన బహుమతులప్రదానోత్సవ సభలో కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి ఉత్తమ్‌రెడ్డి మాట్లాడుతూ ఐదు రోజుల తిరునాళ్ల జాతరను చాలా గొప్పగా శాంతియుతంగా జరిపించారని, లక్షలాది మంది భక్తులకు అసౌకర్యాలు జరగకుండా మంచిగా చూశారని, జాతర నిర్వహించిన అధికారులను, ప్రజాప్రతినిధులను, ధర్మకర్తలను, జాతర కమిటిల సభ్యులను, గ్రామపెద్దలను హృదయపూర్వకంగా అభినందించారు. ఎద్దుల పందెములు సీనియర్ విభాగంలో మొదటి బహుమతిని గెలుచుకున్న హైద్రాబాద్ ఎస్ఎస్ బుల్స్ హాస్యచౌదరికి ట్రాక్టర్‌ను, కడప జిల్లాకు చెందిన మైదుకూరు కుర్రా వెంకటేష్ ఎద్దులకు జూనియర్ విభాగంలో ప్రథమస్థానంలో గెలుపొందినందుకుమొత్తం 2 ట్రాక్టర్లను సీనియర్, జూనియర్ విభాగాలలో ప్రథమ బహుమతులుగా అందజేశారు. సీనియర్స్ ఎద్దులవిభాగంలో ద్వితీయ బహుమతిని కడప జిల్లాకుచెందిన చంద్ర ఓబుల్‌రెడ్డికి బజాజ్ ద్విచక్ర వాహనాన్ని అందజేశారు. జూనియర్ ఎద్దుల విభాగంలో ద్వితీయ బహుమతిని హైద్రాబాద్‌కు చెందిన డి.రోషన్‌బాబుఎద్దులు గెలుచుకున్నందున యమహా బైక్‌ను అందజేశారు. 12 విభాగాల ఎద్దుల పందేలలో రూ.10లక్షల నగదు బహుమతులను అందజేశారు. సీనియర్ కబడ్డీ పోటీలలో ప్రథమ స్థానం గెలుచుకున్న వైజాగ్ జట్టుకు రూ.లక్ష నగదు బహుమతిని అందజేశారు. మొత్తం మీద మెన్ అండ్ ఉమెన్స్ కబడ్డీ పోటీలలో గెలుపొందిన వివిధ జట్టకు రూ.6లక్షల నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర స్థాయి పారిశ్రామికవేత్తలు, ఐరా రియాల్టీ ఎండి పోశం నర్సిరెడ్డి, పోశంవీరారెడ్డి, ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు, జడ్‌పిటిసి చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, ఎస్ఐ పరమేష్, కాకునూరు భాస్కర్‌రెడ్డి, ఓరుగంటి నర్సింహారావు, బోగాల కొండారెడ్డి, నాగెండ్ల శంభిరెడ్డి, కందుల సురేష్ చౌదరి, పెద్దసంఖ్యలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ధర్మకర్తలు, కమిటీల సభ్యులు, గెలుపొందిన ఎద్దుల యజమానులు, విజేతలు. క్రీడాకారులు, గ్రామప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శివపార్వతుల పవళింపు సేవా మహోత్సవం

మేళ్లచెరువు మార్చి 13 ప్రభాతవార్త





స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో బుధవారం మహా శివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో భాగంగా శివపార్వతుల పవళింపు సేవా మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. పార్వతి పరమేశ్వరులను పట్టువస్త్రాలు, బంగారు ముత్యాలు,వజ్రాభరణాలు, వివిధ రకాల పూలమాలలతో శివపార్వతుల ఉయ్యాలలో దివ్య మనోహరంగా అలంకరించి ప్రత్యేక సేవతో తీర్చిదిద్ది వేదపఠనములు, మంగళవాయిద్యాలు, భక్తుల దైవనామస్మరణ భజనల మద్య డోలారోహణం, ఉయ్యాలసేవ, పవళింపుసేవ మహోత్సవాలు శోభాయమానంగా కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, ఆలయ అర్చకులు కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, ధర్మకర్తలు ఓరుగంటి నర్సింహారావు, శ్రీనివాసరావు, పద్మ, గణేష్, గోవిందరెడ్డి, సత్యనారాయణరెడ్డి, నాగిరెడ్డి, వెంకటేశ్వరరావు, శంభయ్య, వెంకటేశ్వర్లు, చినబాబు, చందర్‌రావు, శంకర్, కొండారెడ్డి, నర్సింహారెడ్డితోపాటు అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఆలయ సిబ్బంది, జాతర కమిటీల సభ్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ చిత్రపటాలకు పాలాభిషేకం

నేరేడుచర్లటౌన్ మార్చి 13 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం నేరేడుచర్ల మండల, పట్టణ ఆర్యవైశ్యసంఘం, ఆర్యవైశ్య మహిళ సంఘాల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి, కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాచకొండ రామోహన్‌రావు, పాల్వాయి రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రాచకొండ విజయలక్ష్మి, పట్టణ అధ్యక్షురాలు కందిబండ వాసంతి, జిల్లా ఉపాధ్యక్షులు భువనగిరి అంజయ్య, రాచకొండ శ్రీనివాసరావు, పోలా విశ్వనాధం, కందిబండ శ్రీనివాసరావు, గొల్లసుధాకర్, గరిణె అరుణకుమారి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు తాళ్లూరి లక్ష్మినారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత, సోమప్ప ఆలయ కమిటి చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ, వాసవిక్లబ్ జోన్ చైరమన్ కొత్త లక్ష్మణ్, వనితా క్లబ్ అధ్యక్షురాలు గెల్లి ప్రసన్న లక్ష్మి, ప్రధాన కార్యదర్శి చెరుకు కవిత, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్వాయి కృష్ణమూర్తి, నీలా శ్రీనివాస్, యాదా అనిల్, గరిణె ప్రసాద్, ఊటుకూరు నటరాజ్, వజ్రం శేఖర్, జూలూరు అశోక్, పాల్వాయి గోపాలకృష్ణ, ఉప్పల కృపాకర్, వజ్రం సత్యనారాయణ, గెల్లి లక్ష్మినరిసింహారావు, రాచకొండ రమేష్, సాయి శ్రీనివాస్, జగిని శ్రీనివాస్, అశోక్, లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.




# సిఐ, ఎస్ఐలను సన్మానించిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 13 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన సిఐ చరమందరాజు, ఎస్ఐ ముత్తయ్యలను హుజూర్‌నగర్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పొలిశెట్టి లక్ష్మినరసింహారావు, సింగిరికొండ శ్రీనివాస్, నాయకులు మట్టపల్లి వెంకటనారాయణ, 4వ వార్డ్ కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

# బిసి కులాల కార్పోరేషన్లు ఏర్పాటుపై హర్షం

- జాతీయ బిసి సంక్షేమసంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్



హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 13 ప్రభాతవార్త

బిసి సామాజిక వర్గాలలోని ఉప కులాలకు కార్పోరేషన్ ప్రకటించడం పట్ల జాతీయ బిసి సంక్షేమసంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేసి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. బుధవారం పట్టణంలోని బిసి భవన్‌లో ప్రభుత్వం ప్రకటించిన కార్పోరేషన్లపై బిసి సంఘం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బిసిల అభివృద్ధికోసం ప్రత్యేక కార్పోరేషన్ల ఏర్పాటును స్వాగతిస్తున్నామని అదేవిధంగా మిగిలిన అన్ని బిసి కులాలకు ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గత పాలక ప్రభుత్వం చేసిన పొరపాట్లను సవరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న చారిత్రక నిర్ణయం పట్ల జాతీయ బిసిసంఘం స్వాగతిస్తూ కార్పోరేషన్ విధి విధానాలను వెంటనే ప్రకటించాలన్నారు. జనాభాలో 52 శాతం ఉన్న బిసిలకు ప్రభుత్వం ఆర్థికంగా,రాజకీయంగా అండదండగా ఉన్నపుడే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందన్నారు. కార్పోరేషన్ల ఏర్పాటుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బిసి సంక్షేమశాఖ మంత్రులు పొన్నం ప్రభాకర్, నీటిపారుదల, సివిల్ సప్లయ్‌శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలకు జాతీయ బిసి సంక్షేమ సంఘం తరుపున ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంక్షేమసంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు చేపూరి నర్సింహాచారి, కొత్తూరు క్రాంతికుమార్, యరబ్రోలు వెంకటరమణ, కొట్టు శేఖర్,ఉపేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కెటాయించాలి

*తుంగతుర్తి, మార్చి 13 ప్రభాతవార్త:*

ఆర్యవైశ్యులకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కెటాయించాలని మండలాధ్యక్షులు ఒరుగంటి శ్రీనివాస్,, జిల్లా ఉపాధ్యాక్షులు ఒరుగంటి సత్యనారాయణలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహాం వద్ద తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీద కుటుంబాలను కార్పొరేషన్ ఎంతగానో దోహదపడుతుందని, భవిష్యత్తులో కార్పొరేషన్ నిధులతో ఉపాధి, వైద్యం, విద్య సదుపాయాలు ఎక్కువగా అవకాశాలు పేదలకు చేకూరునట్లు తెలిపారు. అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్, అధికార ప్రతినిధి కాల్వల సుజాతక్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల ప్రధాన కార్యదర్శి ఈగ నాగన్న, కోశాధికారి మాసెట్టి వెంకన్న, భువన కమిటీ అధ్యక్షులు పాలవరపు సంతోష్, ఈగ లక్ష్మయ్య, బండారు నాగన్న, బండారు వినయ్, మహిళా అధ్యక్షురాలు తల్లాడ సూర్యకళభిక్షం, ఉపాధ్యాక్షులు తల్లాడ కేదారి, తల్లాడ శ్రీహరి, తల్లాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

*తుంగతుర్తి,మార్చి 13 ప్రభాతవార్త:*

ప్రైవేట్ దవాఖానాల్లో ఆర్ఎంపీలు లింగనిర్ధారణ పరీక్షలు చేస్తే కేసులు నమోదు చేస్తామని జిల్లా డీఎంహెచ్‌వో డాక్టర్ కోటాచలం హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా దవాఖానాలో విలేకర్లతో మాట్లాడారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకే మాత్రమే ప్రైవేట్ దవాఖానాల్లో ఆర్ఎంపీలు ఇష్టం వచ్చినట్లు లింగనిర్ధారణ పరీక్షలు, విరివిగా యాంటీబయాటిక్స్ వాడుతున్నారని తెలిపారు. మండలంలోని మంచి తండాకు చెందిన ఆర్ఎంపీ కృష్ణనాయక్ యాంటీబయాటిక్స్ వాడుతున్నట్లు సమాచారం మేరకు వెళ్లగా కొన్ని మందులు దొరికినట్లు అతనిపై తదుపరి చర్యల నిమిత్తం తుంగతుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. యాంటీబయాటిక్స్ వాడిన, లింగ నిర్ధారణ పరీక్షలు చేసే వారిపై క్రిమినల్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట దవాఖాన సూపరింటెండెంట్ చింతమల్ల నిర్మల్‌కుమార్, డాక్టర్ రామకృష్ణ, జిల్లా అదికారి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శ రైతులను ఆదుకోవాలని వినతి పత్రం అందజేత

*తుంగతుర్తి, మార్చి 13 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో పొందుపర్చినటు వంటి ఆదర్శ రైతుల వ్యవస్థను పునరుద్ధరించాలని ఆదర్శ రైతుల రాష్ట్ర అధ్యక్షుడు కసిరబోయిన లింగయ్యయాదవ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆదర్శ రైతులను 16,000 మంది గత 2008 సంవత్సరంలో ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ రైతులకు చేదోడు వాదోడుగా ఉండాలని భావించి ప్రతి 250మంది రైతులకు ఒకరు ఆదర్శ రైతుగా నియమించబడ్డారని వారికి అప్పుడున్న రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఒక వేయ్యి గౌరవవేతనం ఇచ్చే వారన్నారు. అలాగే 8 సంవత్సరాలు అటు రైతులకు ఇటు ప్రభుత్వ 16శాఖలకు వారధిగా నడుచుకుంటూ ఉండేవారని తెలంగాణ రాష్ట్రం విడిపోయిన సందర్భంగా 2014 ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదర్శ రైతులను అన్యాయంగా ఆ వ్యవస్థని రద్దు చేయడం జరిగిందన్నారు. ఆనాటి నుంచి నేటి వరకు మేము పోరాటం సాగిస్తూనే ఉన్నామని గత 2023 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ మెనిఫెస్టో కమిటీ వారు మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆదర్శ రైతు వ్యవస్థని పునరుద్ధరిస్తామని మెనిఫెస్టోలో పొందుపర్చడం జరిగిందన్నారు. 16వేల మంది కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని మాకు తగు న్యాయం చేస్తూ ఆదర్శ రైతు వ్యవస్థని పునరుద్ధరించి మా యొక్క జీవితాల్లో వెలుగు నింపాలని ఆదర్శ రైతుల రాష్ట్రం సంఘ నుండి అధ్యక్షుడు కసిబోయిన యాదవ్ అధ్యక్షతన వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకి వినతిపత్రం అందజేశారు. దానికి గాను మంత్రి సానుకూలంగా స్పందించారని ఈ ఆదర్శ రైతు వ్యవస్థ గురించి క్యాబినేట్ సమావేశంలో చర్చించామని అదేవిధంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆదర్శ రైతుల ఉపాధ్యాక్షులు కోటేశ్వర్‌రావు, కార్యదర్శి అమృతరావు, నీలం రమేష్ పాల్గొన్నారు.



# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

*మఠంపల్లి మార్చి 13 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా ని ర్వహించారు. ఈసందర్భంగా బుధవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూ రు విజయ్‌క ుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయ ణచార్యులు, లక్ష్మి న ర్సింహమూర్తి, ఆంజనేయాచార్య లు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

*కొండమల్లేపల్లి, మార్చి 13 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని కోల్‌ముతండల్‌పహాడ్ గ్రామపంచాయతీ హర్యతండాలో బుధవారం శ్రీ వెంకటేశ్వర సా ్వమి కళ్యాణంను గ్రామ పెద్దలు వైభవంగా నిర్వహించారు. వెంకటేశ్వర స్వామికి సొంత ఖర్చులతో చేయించిన మకరతోరణంను ఆ తండాకు చెందిన రమావత్ లచ్చిరాంకవిత దంపతులు స్వామి వారికి సమర్పించారు. ప్రతి సంవత్సరం ఈ కళ్యాణంను భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తామని లచ్చిరాం అన్నారు. స్వామి వారి కళ్యాణం అనంతరం భక్తులకు దేవేందర్ ఉషా దంపతులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కోల్‌ముంతల్‌పహాడ్ మాజీ ఎంపీటీసీ మాడ్గుల లక్ష్మియాదగిరి, ఇరిగేషన్ డీఈ రూప్‌సింగ్, డా.రవీందర్‌నాయక్,బావోజీ లచ్చిరాం, విజయ్, సిద్ధు, బాలునాయక్, పాండు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మద్యానికి బానిసై భార్యను హత్యచేసిన కేసులో నిందితుడుకి జీవితఖైదు జరిమానా

*కొండమల్లేపల్లి, మార్చి 13 ప్రభాతవార్త:*



మద్యానికి బానిసై భార్యను హత్య చేసిన కేసులో భర్తకు ఫ్యామిలీ కోర్టు కం థర్డ్ అడిషనల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ జడ్జీ నల్లగొండ దుర్గప్రసాద్ జీవిత ఖైదు, రూ.5వేల జరివ ాన చెల్లించడంలో విఫల మైతే ఆరు నెలల పాటు సాధారణ జైలు శిక్ష విధించడం జరిగిందని జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఒక ప్రకటనలో తెలిపారు. వి వరాల్లోకి వెళ్లితే కొండమల్లేపల్లి మండల హర్యతండాకు చెందిన నేనావత్ తౌర్య రెండవ కూతురు విజయను పెద్దవూర మండలం చింతపల్లి తండాకు చెందిన జటావత్ శ్రీనుకి 2009 సంవత్సరంలో వివాహం జరపగా వీరికి వివాహ జీవితం కొంతకాలం సాఫీగా జరిగి ఒక కుమారుడు కలిగాడు. అనంతరం కొంతకాలం తరువాత జటావత్ శ్రీను మద్యాని కి బానిసై ఏమి పనిచేయకుండా తిరుగుతూ తరుచూ గొడవ పడుతుండగా భార్య విజయ భరించలేక తన తల్లి గారి ఇంటి వద్దకు వెళ్లి జీవనం సాగిస్తున్నది. ఈ క్రమంలో పలు మార్లు పంచాయతీ పెట్టిన శ్రీను వైఖరిలో మార్పు రాలేదు. ఫలిత లేకపోవడంతో విజయ తల్లిగారి ఇంటి వద్ద ఉంటూ జీవనం సాగిస్తున్నది. ఈ క్రమంలో శ్రీనుకు తన భార్య విజయపైన కక్ష్య పెంచుకని తేది 31.10.2021 రోజున హర్యతండాలో వ్యవసాయ క్షేత్రం వద్ద పనికి వెళ్లిన క్రమంలో విజయను భర్త శ్రీను విచక్షణ రహితంగా పదునైన ఆయుధంతో నరికి చంపాడు. తేదీ 1.11.2021 రోజున తన తండ్రి నేనావత్ తౌర్య కొండమల్లేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదే మేరకు నిందితునిపకై కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం నిందితుడికి జీవిత ఖైదు, జరిమాన విధించడం జరిగిందని తెలిపారు. ఈ కేసులో సరియైన ఆధారాలు సేకరించి కోర్టుకు అందజేసి నిందితుడికి శిక్షపడే విధంగా చేసిన అప్పటి ఇన్వస్టిగేషన్ ఆఫీసర్ రవీందర్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సీఐ దనుంజయ, ఎస్‌హెచ్‌వో రామూర్తి, సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఎపీపీ జవహర్‌లాల్, సీడీవో ఆర్.జగన్, సీహెచ్. ప్రవీణ్‌కుమార్, లైసెనింగ్ ఆఫీసర్, హెడ్‌కానిస్టేబుల్ పి.నరేందర్, మల్లికార్జున్‌లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం

హాలియా, ప్రభాతవార్త. మార్చి 13:

రాష్ట్ర ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి పోషం వెంకట్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోల్పోతున్న రెడ్ల హక్కుల సాధనే లక్ష్యంగా రెడ్డి ఐక్యవేదిక అధ్వర్యంలో 2017లో నిర్వహించిన రెడ్ల మహాగర్జన బహిరంగ సభకు ముఖ్య అతిధిగా హాజరైన రేవంత్‌రెడ్డి అధికారంలోకి వస్తే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని అనాడు ఇచ్చిన మాట మేరకు ముఖ్యమంత్రి పదవి చేపట్టిన మూడు నెలల్లోనే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం పట్ల రెడ్డి సంఘాల ఐక్యవేధిక తరుపున రేవంత్‌రెడ్డికి క్యాబినెట్ మంత్రులకు ప్రత్యేకంగా ధన్యవాదాలను తెలియజేశారు.

# సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

హాలియా, ప్రభాతవార్త. మార్చి 13:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల అనుముల మండలం ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో బుధవారం హాలియాలోని ప్రధాన సెంటర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కెబినెట్ మంత్రులకు, మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డికి, సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డిలకు ప్రత్యేకంగా ధన్యవాదాలను తెలియజేసి బాణాసంచా కాల్చి స్వీట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిపోలుయాదగిరి, వీరమళ్ల కృష్ణయ్య, చీదళ్ల లింగయ్య, తేలపోలు శేఖర్, వెంపటి శ్రీనివాస్, కొందూరు గణేష్, మంచుకొండ వెంకటేశ్వర్లు, కొందూరు వెంకన్న, చిట్టిపోలు శ్రీనివాస్, కొత్తమాసు శ్రీను, బచ్చు వెంకన్న, కొందూరు శోభన్‌బాబు, బచ్చు సతీష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రామాలయంలో తిరుకళ్యాణం

హాలియా, ప్రభాతవార్త. మార్చి 13:



హాలియా సీతారామచంద్రస్వామి అలయంలో సంప్రోక్షణ కార్యక్రమంలో భాగంగా బుధవారం స్వామివారి తిరుకళ్యాణాన్ని కన్నులపండుగగా నిర్వహించారు. భక్తులు స్వామివారికి తలంబ్రాలు సమర్పించగా పూజారి వెంకటాచారి అధ్వర్యంలో తిరుకళ్యాణాన్ని భారీగా తరలివచ్చిన భక్తుల మధ్య నిర్వహించారు. కార్యక్రమంలో అలయ చైర్మన్ మేడేపల్లి మోహన్‌రావు, ప్రముఖులు కాకునూరి నారాయణగౌడ్, చిట్టిపోలు యాదగిరి, తేలపోలు శేఖర్, వీరమళ్ల కృష్ణయ్య, చీదళ్ల లింగయ్య, సుధాకర్‌రెడ్డి, రేపాల వెంకన్న, శ్రీనివాస్ గుప్తా, మంచుకొండ శ్రీనివాస్, సముద్రాల శ్రీను, మిట్టపల్లి శ్రీనివాస్, రామకృష్ణ, మహిళలు శోభారాణి, రాజేశ్వరీ, పద్మ పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

మోతె,13మార్చి,(ప్రభాతవార్త:



మండల పరిధిలోని రావికుంట తండా ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరి పాలనా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.పాఠశాలలోని విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్‌టి వెంకనన, ఉపాధ్యాయులు రవీందర్, నరేందర్, గ్రామ కార్యదర్శి నగేష్, అంగన్వాడీ టీచర్ లలిత,విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌రెడ్డికి ఢిల్లీ యాత్రల మీద ఉన్న సోయి రైతాంగం మీద లేదు

....మాజి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

నూతనకల్,13మార్చి,(ప్రభాతవార్త:

తెలంగాణ ముఖ్యమంత్రి ఒవంత్‌రెడ్డికి ఢిల్లీ యాత్రలమీద ఉన్న సోయి తెలంగాణ రైతాంగం మీద లేదని తుంగతుర్తి మాజి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 3లక్షన్నరల ఎకరాలు ఎండిపోతుంటే ఏ ఒక్క రోజు కూడా కరువుపై సమీక్షలు నిర్వహించడం లేదని, తెలంగాణ రైతాంగం మీద రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. కెసిఆర్‌ను తిట్టడం తప్ప తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం అని,కెసిఆర్ అమలు చేసిన రైతుబంధు,నిరంతర విద్యుత్‌ను ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు.ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేయలేదని,అవి వచ్చే పార్లమెంటు ఎన్నికల కోసమే ప్రజలను మభ్య పెడుతున్నాడని అన్నారు. అవినీతిపరుడైన తెలంగాణ రాష్ట్రాన్ని ,రైతాంగాన్ని ఆగం చేస్తున్నాడని ఇకనైనా ప్రజలు మేలుకొని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు.తుంగతుర్తి నియోజకవర్గంతోపాటు



ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎండిపోతున్న వరి పొలాల రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఎంపిపి భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జడ్పీటిసి కందాల దమోదర్‌రెడ్డి, నూతనకల్,మద్దిరాల మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్యయాదవ్, ఎస్సీ రజాక్, నాయకులు బత్తుల సాయి,చూడి లింగారెడ్డి, శంకర్‌నాయక్, లింగరాజు, మల్లిఖార్జున్, విద్యాసాగర్, వెంకన్న, విజయ్,చీంగరబోయిన వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ఉన్నత లక్ష్యాలకు చేర్చడమే ఇంపాక్ట్ పౌండేషన్ ధ్యేయం

- ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నూనె సుదర్శన్



**నిడమనూరు, మార్చి 13, ప్రభాతవార్త:** విద్యార్థులను ఉన్నత లక్ష్యాలకు చేర్చడమే ఇంపాక్ట్ పౌండేషన్ ధ్యేయమని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నూనె సుదర్శన్ అన్నారు. శనివారం నిడమనూరు మండలం తుమ్మడం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంపాక్ట్ పౌండేషన్ అధ్వర్యంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకన్న చేతుల మీదుగా పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, స్టేషనరీ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను పెట్టుకోవాలని, దానికి చేరుకోవడానికి సమయపాలన పాటించడం ఎంతో అవసరమన్నారు. సమయపాలన పాటించకపోతే జీవితంలో ఉన్నత శిఖరాన్ని చేరుకోవడం కష్టమని వివరించారు. తరువాత పదో తరగతి పరీక్ష విధానము, పరీక్ష రాసేటప్పుడు పాటించాల్సిన మెళుకువలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎర్రబెల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకరయ్య, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

నేరేడుచర్లటౌన్ మార్చి 13 ప్రభాతవార్త



నేరేడుచర్లలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో బుధవారం పొలాల్లో అనుమానాస్పదంగా ఆరూరి శ్రీను(35) మృతి చెందినట్లు నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్‌నాయక్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం నేరేడుచర్లకు చెందిన ఆరూరి శ్రీను గత 9సంవత్సరాల క్రితం భవానితో వివాహమైంది. కొద్దిరోజులు హైద్రాబాద్‌లో నివసించారు. భార్యభర్తల మధ్య విభేదాలు రాగా సుమారు 6నెలల క్రితం విడాకులు తీసుకున్నారు. శ్రీను ఇటీవల నేరేడుచర్ల వచ్చి జాన్‌పాడ్‌రోడ్డులో టీ స్టాల్ నిర్వహిస్తున్నాడు. మద్య వ్యసి బానిసై తిరుగుతున్నాడని బుధవారం తెల్లవారుజామున ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సమీపంలో మృతి చెంది ఉన్నాడని, మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం హుజూర్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి మృతుని పెదనాన్న కుమారుడు ఆరూరి నాగేశ్వరరావు పిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# స్వపరిపాలన దినోత్సవంలో స్వీయ అనుభవం పెంపొందుతుంది

నేరేడుచర్లటౌన్ మార్చి 13 ప్రభాతవార్త



పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ద్వారా స్వీయ అనుభవం పెంపొందుతుందని అంజలి స్కూల్ ప్రిన్సిపల్ అలక సైదిరెడ్డి, కరస్పాండెంట్ సుంకర క్రాంతి కుమార్‌లు అన్నారు. బుధవారం నేరేడుచర్లలోని అంజలి స్కూల్‌లో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు అనుభవం కోసమేస్వపరిపాలన దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు తాము పోషించిన పాత్రలను నిజ జీవితంలో సాధించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ముఖ్యమంత్రిగా, మంత్రులుగా, కలెక్టర్‌గా, అది కారులుగా, ఉపాధ్యాయులుగా వివిధ పాత్రలు పోషించి అలరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యా యులు రవీందర్‌రెడ్డి, నాగప్రసాద్, యాకూబ్, నాగరాజు, జనార్ధన్, రాము, శ్రీనివాస్‌రెడ్డి, ఆదినారాయణ, సతీష్ పాల్గొన్నారు.

# గ్రామాలలో త్రాగునీటి సమస్యలు చూస్తే కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్నాయి

-రాష్ట్రమంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**నల్లగొండ అర్బన్, మార్చి 13, ప్రభాతవార్త:-** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వలో వచ్చిన రోజు నుండి గ్రామాలలో త్రాగునీరు సమస్యలు చూస్తూ ఉంటే కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్నాయి అని రాష్ట్రమంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాదు అని బిఆర్ఎస్ పార్టీ వచ్చిన పాము లాంటిదని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీకి ఒక్క ఎంపి సీటు కూడా రాదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినీ ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని త్రాగునీటి శుద్ది కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం నల్లగొండ మున్సిపల్ కార్యాలయంలో త్రాగునీటి సమస్యలపై మున్సిపల్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా పెండింగ్ ప్రాజెక్ట్ లైనా దిండి, ఎస్ ఎల్ బి సిలను పూర్తి చేసి ఉంటే ఈ దుస్థితి వచ్చేది కాదని బిఆర్ఎస్‌ను విమర్శించారు. వేసవిలో నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకి ఆదేశాలు జారీచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో రాష్ట్ర సంపాదన దోచుకున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుంది, చివరకు ఆ పార్టీలో ఆ నలుగురే మిగులుతారని అననఆనరు కామన్ సివిల్ కోడ్ ఎన్నికలకు ముందు మతాల మధ్య చిచ్చు పెట్టేందుకే బిజేపి ప్రయత్నిస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఏకైక సెక్యూలర్ పార్టీ అని పేర్కొన్నారు. మైనారిటీలు కాంగ్రెస్ పార్టీ వైపే ఉంటారని, కేంద్రంలో సంకీర్ణ కూటమి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇండియా కూటమి అధ్వర్యంలో రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని తెలిపారు. విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రి, మంత్రికి స్వాగతం పలికిన అధికారులు



**ప్రభాతవార్త, సూర్యాపేట :** సూర్యాపేట జిల్లా పర్యటన సందర్భంగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సూర్యాపేటలో అధికారులు స్వాగతం పలికారు. ఎస్వీ డిగ్రీ కళాశాలలో హైద్రాబాద్ నుంచి హెలికాప్టర్‌లో వచ్చిన వారికి హెలిప్యాడ్ వద్ద బుధవారం అదనపు కలెక్టర్ రెవెన్యూ బీ.ఎస్.లత, ఎస్పీ రాహుల్‌హెగ్డే, పలువురు అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

# ఎర్త్ డ్యాంపై మంటలు

### ఫైర్ ఇంజన్‌తో మంటలు ఆర్పిన సిబ్బంది



**నాగార్జునసాగర్, మార్చి 13, ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ ఎర్త్ డ్యాంపై మంటలు ఎగిసి పడిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. హిల్ కాలనీ, పైలాన్ కాలనీ మధ్యలో లీకేజి వాటర్ దగ్గర ఆకతాయిలు ఎవరో రోడ్డు ప్రక్కన చెత్తకి నిప్పు పెట్టడంతో అది ఒక్కసారిగా ఆ మంటలు ఎగసిపడడంతో అప్రమత్తమైన ఎస్‌పిఎఫ్ సిబ్బంది ఫైర్ ఇంజన్‌ని పిలిపించి మంటలను ఆర్పడంతో ఆ ఉత్కంఠతకు తెరపడింది.

## ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదు: ప్రభుత్వ విఫ్



ఆ ల ే ం ు ు **ప్రభాతవార్త:** ప్రభుత్వ స్థలాలు ఆక్రమించిన వారు ఏ పార్టీ అయిన, స్వంత పార్టీ అయిన సహించేది లేదని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జీఓ 58 మంది లబ్ధిదారులకు కింద ఇండ్ల మంజూరైన పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ భూమి ఆక్రమణలపై తహసిల్దారు సరైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. వారు ఏ పార్టీ వారైనా సహించేది లేదన్నారు. అదేవిధంగా 20 ఏళ్లుగా పట్టాల కోసం బాధపడుతున్న వారికి ఇపుపడు పట్టాలు ఇవ్వడం చాలా సంతోషమన్నారు. ఆలేరు నియోజకవర్గంలో గత ప్రభుత్వం ఎన్నికల హడాహుడిలో జర్నలిస్టులకు ప్లాట్స్ ఇచ్చింది కానీ పోజిషన్ ఇవ్వలేకపోయిందని, దీంతో వారి సమస్యలు పరిష్కరించి వారికి సరైన పోజిషన్ అందజేస్తామని తెలిపారు. దీంతో పాటు ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 3500 నూతన ఇందిరమ్మ ఇళ్లను ఈ ప్రభుత్వం మొదటి విడతలో నిర్మాణం చేయించబోతుందని తెలిపారు. కొన్ని ఏళ్లుగా బాధులు పడుతున్న భూ సమస్యలను తహసిల్దార్ ఒక్కొక్కటి పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గందమాల అశోక్, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు, చింతల పని శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ అకవరం మోహన్ రావు, సందుల సురేష్ గౌడ్, మండల అధ్యక్షులు ఊట్కూరి సురేష్, జహంగీర్, పర్రె రమేష్, అజయ్, ముదిగొండ శ్రీకాంత్, మల్లెల శ్రీకాంత్, అంగడి ఆంజనేయులు, జూకంటి రమేష్, సంపత్, సుంకరి విక్రమ్, ఎండి.బాబా, వల్లపు ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు. పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి

# ఎత్తిపోతలతో బీడు భూములకు మహర్ధశ







బీడు భూములకు మహర్ధశ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. వ్యవసాయంపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రజాప్రతినిధులుగా గెలిచిన మరుక్షణమే ఉత్తమ్ దంపతులు అభివృద్ధిపై దృష్టి సారించి శరవేగంగా అభివృద్ధి పనులు ముందుకు తీసుకెళ్తున్నారని భట్టి విక్రమార్క అన్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎన్నికల సమయంలో 50వేల మెజార్టీ తగ్గకుండా గెలుస్తామని విసిరిన సవాల్ నిజమైందని, అదో గొప్ప విషయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్ని అమలు చేసేందుకు కంకణం కట్టుకుందన్నారు. ఇప్పటికే ఆరు గ్యారెంటీలలో నాలుగు గ్యారెంటీలు అమలు చేయడంతో పాటు ఇందిరమ్మ ఇండ్ల పథకానికి కూడా శ్రీకారం చుట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10లక్షలకు పెంచినట్లు పేర్కొన్నారు. రూ.500లకే గ్యాస్ అందించి మహిళలకు అండగా నిలిచామన్నారు. ఇందిరమ్మ ఇండ్లతో పేదలకు సొంతింటి కల నెరవేరనుందని అన్నారు. కాంగ్రెస్‌ను విమర్శిస్తున్న నాయకులకు ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలే సరైన సమాధానమని అన్నారు. 200ల యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేయడంతో పేదల బతుకుల్లో వెలుగులు నిండాయని అన్నారు. కోదాడలో రెసిడెన్షియన్ పాఠశాలను మంజూరు చేయిస్తామన్నారు. ప్రభుత్వం రెసిడెన్షియల్ విద్యకు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఎకరానికి నీళ్ళు అందించే బాధ్యత కాంగ్రెస్‌పై ఉందన్నారు. భారీ నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ .. కోదాడ నియోజకవర్గంలోని అన్ని ఎత్తిపోతల పథకాల నిర్మాణానికి ప్రణాళికను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రణాళికబద్ధంగా పథకాలను పూర్తి గావిస్తామన్నారు. ఆర్థిక శాఖ మంత్రి విక్రమార్క చొరవతోనే కోదాడలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. కేసిఆర్ హయాంలో రాష్ట్రం అప్పుల పాలు అయ్యిందని, 10 రెట్లు అప్పులు పెరిగాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూస్తుందన్నారు. పేదలందరికి రేషన్‌కార్డులు అందజేస్తామని ప్రభుత్వ పథకాలన్ని వర్తించేలా చర్యలు తీసుకుంటామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేండ్లలో వడ్డీలేని రుణాలు ఇస్తామని, మహిళలను మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రజలకు ఇచ్చిన హామీలన్ని అమలు చేసేందుకు కంకణం కట్టుకుందని అన్నారు.

# పల్లెల్లో కనిపించని ప్రత్యేక అధికారులు

## పడకేసిన పారిశుద్ధ్యం

**చిట్యాల రూరల్, మార్చి 13, ప్రభాతవార్త:** ఇటీవల సర్పంచుల పదవీకాలం





యుగియడంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల్లో పాలనకు ప్రత్యేకాధికారులు నియమించింది. పంచాయతీ కార్యదర్శులతో, ప్రత్యేకాధికారులను సమన్వయం చేస్తూ గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడకుండా చేయాలన్నది ప్రభుత్వ నిర్ణయం. ఇందుకు అనుగుణంగా మండల స్థాయి అధికారులను పంచాయతీలకు ప్రత్యేకాధికారులుగా నియమించి నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించింది. ఫిబ్రవరి 2వ తేది నుంచి చిట్యాల మండలంలోని 18 గ్రామపంచాయతీలకు ప్రత్యేకాధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కానీ ప్రత్యేకాధికారుల పనితీరుపై పర్యవేక్షణ లోపించడంతో పంచాయతీలకు విధిగా హారుకావడం లేదు. అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు సరిగా చేపట్టడం లేదని ప్రజలు వాపోతున్నారు. పల్లెలు పరిశుభ్రంగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 7 నుంచి 15 ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించింది. ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఒక్కో ప్రత్యేక అధికారి మూడు, నాలుగు గ్రామపంచాయతీల బాధ్యతలు అప్పగించడంతో పర్యవేక్షణ చేయడం సాధ్యమవ్వకపోవడంతో గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య పనుల హడావిడి కనిపించలేదు. ప్రత్యేక అధికారులు చరవాణిలో పంచాయతీ కార్యదర్శికి సూచనలు చేస్తూ పనులు చేపట్టాలని చెబుతున్నారు. ప్రత్యేకాధికారులకు బాధ్యతలు ఎక్కువగా ఉండటంతో గ్రామాల్లో ప్రత్యక్షంగా పర్యవేక్షించడం మాత్రం వారానికి ఒక రోజులకు కంటే సాధ్యం కాదని ఓ అధికారి పేర్కొన్నారు.

### రెండు నెలలుగా కార్మికులకు వేతనాలందక కష్టాలు.....

గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు రెండు నెలలుగా వేతనాలు అందక వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సర్పంచుల పాలనలో వేతనాలు ఆలస్యమైనప్పుడు కార్మికులకు సొంతనిధులు వెచ్చించి వారితో పంచాయతీ పనులు చేయించుకునేవారు కానీ ఇప్పుడా పరిస్థితి లేకపోవడంతో కార్మికులతో ఖచ్చితంగా పనిచేయించుకునే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో చెత్త సేకరణ, డంపింగ్‌యార్డు నిర్వహణ, వీధి లైట్లు నిర్వహణ, తాగునీటి సరఫరాలో జాప్యం చోటు చేసుకుంది.

### ప్రత్యేకాధికారులకు తప్పని పనిభారం

సిబ్బంది కొరత, నియామకాల్లో జాప్యం వల్ల ప్రభుత్వ ఉద్యోగులు అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తుంటారు. కానీ ఒక్కో అధికారి మూడు, నాలుగు బాద్యతలు నిర్వహించడం కష్టమేనని చెప్పొచ్చు. దీనికి తోడు పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండటంతో ఎన్నికల నిర్వహణలో ఆయా మండలాల ఎంపిడివోలు, తహశీల్దార్‌లు, ఇతర గెజిటెడ్ అధికారులకు భాగస్వామ్యం తప్పనిసరి కానుంది. గెజిటెడ్ హోదాలో ఇప్పటికే తమ విభాగంలో చేయాల్సిన విధులతోపాటు అదనంగా మరో మూడు, నాలుగు పంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు కట్టబెట్టడంతో అదనపు పనిభారం పడుతుంది. దీంతో పంచాయతీలకు వెళ్ళడం కష్టమవుతుండటంతో విముఖత చూపాల్సి వస్తుందని కొందరు అధికారులు వాపోతున్నారు.

# ఘనంగా భారత జాగృతి కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 13 ప్రభాతవార్త

భారత జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదినం సందర్భంగా జాగృతి జిల్లా నాయకులు ఎస్‌కె.మస్తాన్ ఆధ్వర్యంలో బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాగృతి జిల్లా నాయకులు ఎస్‌కె.మస్తాన్ మాట్లాడుతూ కవితక్క తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో బతుకమ్మను సాంస్కృతిక ఆయుధంగా చేసుకొని రాష్ట్ర సాధన ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశారన్నారు. బతుకమ్మకు దేశంలోనే ఖ్యాతిని తీసుకు వచ్చారని తెలిపారు. పార్లమెంట్ సభ్యురాలిగా తెలంగాణ ప్రాంత



ప్రయోజనాల కోసం, పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణకురావల్సిన నిధులు, హక్కుల కోసం తన గళాన్ని వినిపించారన్నారు. మహిళలకు చట్టసభలలో 33శాతం రిజర్వేషన్ కోసం పోరాటం చేశారు. మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం తెలంగాణ శాసనసభలో ప్రతిష్టించాలని పోరాడుతున్నారని వారి ఉద్యమానికి హుజూర్‌నగర్ జాగృతిశాఖ మద్దతుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు కె.సత్యనారాయణరెడ్డి, ఆర్.శ్రీనివాసరెడ్డి, ఉదారి సుధాకర్, ఎండి.షరీఫ్, ఎ.సతీష్, ఎం.రాంబాబు, సిహెచ్.నర్సింహారావు, ఎస్‌కె.నయిం, వేణు, కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరిలో మొల్లమాంబ విగ్రహావిష్కరణ

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలోని కుమ్మరివాడలో కవయిత్రి మొల్ల జయంతిని పురస్కరించుకొని బుధవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తొలి ఎంబీసీ ఛైర్మన్ తాడూరి శ్రీనివాస్‌తో కలిసి మొల్లమాంబ విగ్రహ ఆవిష్కరణ గావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తొలిసారిగా రామాయణాన్ని సంస్కృతం నుండి తెలుగులో రచించిన మొల్లమాంబ మహిళా లోకానికి తలమానికమన్నారు. 15వ శతాబ్దానికి చెందిన మహోన్నతమైన వ్యక్తి ఆ కాలంలో శ్రీ కవిత్వంపై శూద్ర కవిత్వంపై పూర్తిగా నిషేదం ఉన్న రామాయణాన్ని రచించిన మొల్ల మాంబ ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచిపోతుందన్నారు. భువనగిరిలో మొల్లమాంగ విగ్రహం ఆవిష్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. కుమ్మరుల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తొలి ఎంబీసీ ఛైర్మన్ తాడూరు శ్రీనివాస్ ప్రజాపతిలకు కుమ్మరి సంఘం సభ్యులు



శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాలకృష్ణ ప్రజాపతి తుల్జాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ పావని, ప్రజాపతి జిల్లా అధ్యక్షులు తాడూరు అంజయ్య, పట్టణ అధ్యక్షులు తాడూరు అంజయ్య మేస్త్రి, కార్యదర్శి తాడూరు బాల శంకర్, కోశాధికారి తాడూరి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన మండల ఆర్యవైశ్య సంఘం

తుర్కపల్లి ప్రభాతవార్త:

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం తెలిపిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి తుర్కపల్లి మండల ఆర్యవైశ్య సంఘం సభ్యుల ఆధ్వరనంయలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డిలు హాజరైయ్యారు. ఈ సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెల్ది కనకరాజు మాట్లాడుతూ.. గతంలో ఏ ప్రభుత్వం లేని విధంగా ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్యవైశ్యుల సంఘం కుటుంబాలకు ప్రత్యేక నిధులు ఇవ్వడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు తడక బాలరాజు, చింత లక్ష్మయ్య, కందుకూరి బాలరాజు, కందుకూరి అమర్నాథ్, బచ్చు నాగరాజు, నీల సునీల్‌కుమార్,



సముద్రాల నరసయ్య, కందుకూరి లక్ష్మీనారాయణ, కుకుటపు పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

కొండమల్లేపల్లి, మార్చి 13 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు తొమ్మిదవ తరగతి విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆట, పాటలతో చేసిన నృత్యాలు అందరిని అలరించాయి. ప్రధానోపాధ్యాయులు చేరుపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలకు భయపడకుండా సబ్జెక్టులను అవగాహన చేసుకుని రాయాలని అన్నారు. పరీక్షలకు సరైన సమయంలో హాజరై అన్ని సబ్జెక్టులతో మంచి మార్కులు తెచ్చుకుని పాఠశాలకు మంచి పేరు తీసుకరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొర్ర లోక్యనాయక్, నల్ల నర్సింహా, జగదీశ్వర్, సీతారాం, శ్రీపతిరావు, అక్కిరెడ్డి, కళమ్మ, ఉమామహేశ్వరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారులు ఉపాధ్యాయులైన వేళ

పెద్దవూర, మార్చి 13 ప్రభాతవార్త:

మండలంలోని కొత్తగూడెం ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈవో బాలునాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటి నుండే ప్రణాళిక ప్రకారం చదవాలన్నారు. మీరు వేసిన పాత్రలు సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు వివిధ హోదాలల్లో ఒకరోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ శంకర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి కృషి చేసా

కొండమల్లేపల్లి, మార్చి 13 ప్రభాతవార్త:

గ్రామాల్లోని పలు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి అన్నారు. బుధవారం గ్రామాలల్లో పలు సమస్యలు పరిష్కరించాలని ఎంపీటీసీ రాణిరాజునాయక్ ఎంపీపీ దృష్టికి తీసుకవచ్చారు. ఈ సందర్భంగా వారు



వాటర్, కరెంట్ సమస్యల పరిష్కారానికి త్వరలోనే కృషి చేస్తానని ఎంపీపీ తండా వాసులకు, గ్రామాలవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాస్కర్‌నాయక్, పీట్ల సైదులు, వస్కుల యాదయ్య, మాజీ వార్డు సభ్యులు యాదగిరి, చందర్, సుధాకర్, ధనకోటి, మంగ్లానాయక్, మంగ్తనాయక్, బాలు, బద్దు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పీరమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన దొంగరి గోపి

### గోపిని అభినందించిన పలువురు నాయకులు

పెన్‌పహాడ్,13మార్చి,ప్రభాతవార్త:



మండల పరిధిలోని లింగాల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన రణపంగా పీరమ్మ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు దొంగరి గోపి మంగళవారం రాత్రి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోఎవరు ఆపదలో ఉన్నా, ఏ ఇంట్లో ఆడపడుచు పెళ్లి జరిగినా వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తానని మాట ఇచ్చిన మేరకు సహాయాన్ని పీరమ్మ కుటుంబానికి అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన నాయకులు గోపి దాతృత్వాన్ని చూసి అభినందించారు. కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రణపంగ రమణయ్య, అంజయ్య, నగేష్, రణపంగ శ్రీనివాస్, చింత కనకయ్య, తిరుపతయ్య, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన దుబ్బ పెంటయ్య కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో గాంధీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. సమాచారం తెలిసిన వెంటనే ఏజెఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఎలిమినేటి జంగారెడ్డి, తమ టీముని గాంధీ హాస్పిటల్‌కు పంపించి రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని వైద్య ఖర్చుల నిమిత్తం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డిని పరామర్శించిన యేల్లంల సంజీవరెడ్డి

మోటకొండూరు ప్రభాతవార్త:

మోటకొండూరు మండల పరిధిలోని కదిరేనిగూడెం గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పైళ్ల మల్లారెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్నా విషయం తెలుసుకొని వారి నివాసంలో బుధవారం మల్లారెడ్డిని ఆలేరు నియోజకవర్గ నాయకులు, మోటకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నెమ్మని సుబ్రహ్మణ్యం, పైళ్ల గణపతి రెడ్డి, భూపాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి కార్పోరేషన్ ఏర్పాటు పట్ల హర్షం

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటుకు తెలంగాణ ప్రాంత పద్మశాలి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతకింది కిరణ్ సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం, భవిష్యత్తులో ప్రత్యేకంగా పద్మశాలిలకు ఇలనేని గుర్తింపు ఇచ్చినటువంటి రేవంత్ రెడ్డికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

